Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రజా TV PRAJA TELEVISION The People's Favour

మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 315 | హైదరాబాద్ | గురువారం 01 అక్టోబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOR

వచ్చేది బీఆర్ఎస్ ప్రభుతమే



మరోసారి సీఎంగా కేసీఆర్.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అవుతారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కొచ్చిలో జరిగిన ఇండియా టుడే సదస్సులో కేటీఆర్ పాల్గొన్నారు. సదస్సులో ఆయన మాట్లాడుతూ బీజేపీతో బీఆర్ఎస్‌కు ఎలాంటి పొత్తు ఉండదని స్పష్టం చేశారు.

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

గత 26 ఏళ్లలో బీజేపీతో బీఆర్ఎస్ ఒక్కసారి కూడా పొత్తు పెట్టుకోలేదని, 2014, 2018, 2023 ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేసిందని చెప్పారు. భావజాలపరంగా, సైద్ధాంతికంగా బీఆర్ఎస్ బీజేపీకి వ్యతిరేకమని, అలాంటప్పుడు ఆ పార్టీతో ఎందుకు పొత్తు పెట్టుకుంటామని కేటీఆర్ ప్రశ్నించారు. డీలిమిటేషన్‌పై కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను కేటీఆర్ తీవ్రంగా వ్యతిరేకించారు. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ చేప డితే జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. దేశ జనాభాలో దక్షిణాది రాష్ట్రాల వాటా గతంలో సుమారు 24 శాతం ఉండగా, ప్రస్తుతం 19 శాతానికి తగ్గిందని తెలిపారు. పార్లమెంట్ సీట్లు పెంచాలనుకుంటే అసెంబ్లీ స్థానాలను కూడా ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. దామాషా ప్రకారం సీట్లు పెంచితేనే మద్దతు ఇస్తామని చెప్పారు. అస్సాం, జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ సీట్లు పెంచినప్పుడు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఎందు కు పెంచలేదని కేటీఆర్ ప్రశ్నించారు. తెలుగు రాష్ట్రాల్లో బీజేపీ రాజకీయ ప్రభావం తక్కువగా ఉండటం వల్లే సీట్ల పెంపును పట్టించుకోవడం లేదన్న అనుమానాలు ఉన్నాయని అన్నారు. డీలిమిటేషన్ వల్ల ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇచ్చిన హామీలపై తమకు నమ కం లేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని కేటీఆర్ పేర్కొన్నారు. 2023 ఎన్నికల్లో 420కి పైగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిలో ఒక్కదానినీ పూర్తిగా అమలు చేయలేదని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రస్తుతం RRR-Recall, Regret and Revolt పరిస్థితి కనిపిస్తోందన్నారు. కాంగ్రెస్‌కు ఓటేసి నందుకు ప్రజలు పునరాలోచి స్తున్నారని, ఈ అసంతృప్తి తిరుగుబాటు దిశగా మారుతోందని చెప్పారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల ప్రయోజనాల కంటే ఢిల్లీ నాయకత్వానికి విధేయత చూపుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని కోరుకుం టున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన రాముడు-శివుడు వ్యాఖ్యలపై స్పందిస్తూ, బీజేపీ మత ప్రాతిపదికన దేశాన్ని విభజించాలనుకుంటే, కాంగ్రెస్ ముఖ్యమంత్రి దేవుళ్ల ప్రాతిపదికన విభజిస్తున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఇదేనా రెండు జాతీయ పార్టీల ఎజెండా అని ప్రశ్నించారు. ఉద్యోగాల కల్పన, హామీల అమలు, అభివృద్ధి, ప్రజా సంక్షేమంపై ఎందుకు చర్చించడం లేదని నిలదీశారు. 2022 నాటికే ప్రతి ఇంటికీ మంచినీరు, బుల్లెట్ రైళ్లు, ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వంటి లక్ష్యాలు సాధించాల్సి ఉండగా, వాటి పరిస్థితి ఏమిటని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించకుండా యూనీసీ, వందేమాతరం వంటి అంశాలపై దృష్టి పెట్టడం ఎందుకని అన్నారు. ఎన్నికల సంఘం విశ్వసనీయత కూడా ప్రశ్నార్థకంగా మారిందని కేటీఆర్ అన్నారు. ఎన్నికల సంఘంలో జరుగుతున్న పరిణామాలను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకుని విచారణ జరిపించాలని, సుప్రీం కోర్టు న్యాయమూర్తితో స్వతంత్ర దర్యాప్తు చేయించాలని కోరారు. ప్రధాన ఎన్నికల కమిషనర్‌పై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఆయన నైతిక బాధ్యత వహించి పదవి నుంచి తప్పుకో వాల్సిందని వ్యాఖ్యానించారు. ఎస్ఐఆర్‌పై కేటీఆర్ మాట్లాడుతూ, ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు ప్రక్షాళన చేయడం అవసరమేనని, అయితే ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని అన్నారు. బీఆర్ఎస్ గెలిచిన 39 నియోజకవర్గాల్లోనే అత్యధిక ఓట్లు తొలగించారని ఆరోపించారు. ఎస్ఐఆర్‌పై నెలకొన్న అనుమానాలు, ఆందోళనలను ఎన్నికల సంఘం పరిగణనలోకి తీసుకుని పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించాలని కోరారు. జెన్‌జీ ఉద్యమాలపై స్పందించిన కేటీఆర్.. దేశంలో యువత ఉద్యమించడం కొత్తేమీ కాదని, తెలంగాణ ఉద్యమం కూడా అదే తరహాలో సాగిందని అన్నారు. దేశంలో నెలకొన్న పరిస్థితులపై యువత, ముఖ్యంగా జెన్‌జీ తీవ్ర ఆగ్రహంతో ఉందని చెప్పారు. సమస్యలపై యువత ప్రశ్నిస్తుంటే కేంద్ర ప్రభుత్వం దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఉద్యోగాల కోసం యువత ప్రశ్నిస్తుంటే పట్టించుకోవడం లేదని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని బీజేపీ ఇచ్చిన హామీ ఏమైందని కేటీఆర్ ప్రశ్నించారు. ఉద్యోగాలపై సమాధానం ఇవ్వకుండా దృష్టి మళ్లించడం సరికాదని, ఇంకెంతకాలం మతం పేరుతో దేశాన్ని విభజిస్తారని ప్రశ్నించారు.



ఓటరు నమోదులో ఊరట

- ఫారం-6లో ఫిర్యాదుల 'సర్'దుబాటు

ఓటరు నమోదులో కీలక మార్పు చేస్తూ, 'సర్' పూర్తయిన రాష్ట్రాల్లో ఫారం-6 అదనపు డిక్లరేషన్‌ను ఈసీ ఉపసంహరించుకుంది. దీంతో నూతన ఓటర్లకు పెద్ద ఊరట లభించినట్లయింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు నమోదు ఓ పవిత్ర కార్యం. అయితే, ఇటీవల నూతన ఓటరు గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకునే యువతకు 'ఫారం-6'లోని సాంకేతిక నిబంధనలు ముళ్లబాటలా మారాయన్నది కాదనలేని సత్యం. "తాతల నాటి పాత ఓటరు వివరాలు జతచేస్తేనే కొత్త ఓటు" అంటూ పెట్టిన కొర్రీలు సామాన్య పౌరుడికి కంటిమీద కునుకు లేకుండా చేశాయి. ఈ నిబంధన చట్టవిరుద్ధమంటూ సాక్షాత్తూ ఎన్నికల కమిషనర్లే అసమ్మతి గళం విప్పడంతో వ్యవహారం కాకరేపింది. సరిగ్గా ఇలాంటి తరుణంలో భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) వెనక్కి తగ్గి, వివాదాస్పద డిక్లరేషన్‌ను ఉపసంహరించుకుంటూ నిర్ణయం తీసుకుంది.. నిబంధనల ఉల్లంఘనపై కమిషనర్ల అభ్యంతరం: 'రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్'

-2వ పేజీలో



2 నుంచి 'సేవ్ డెమోక్రసీ' మార్చ్

- ఈసీకి వ్యతిరేకంగా ఇండియా కూటమి దేశవ్యాప్త ఆందోళనలు
- కార్యక్రమ వివరాలను వెల్లడించిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని మమత డిమాండ్
- ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసినవారిపై చర్యలు తప్పవన్న రాహుల్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30 (ప్రజాతీర్పు)

ఎన్నికల సంఘం పనితీరు, ప్రజాస్వామ్య సంస్థలకు ముప్పు ఏర్పడుతోందంటూ ప్రతిపక్ష ఇండియా కూటమి దేశవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చింది. న్యూఢిల్లీలో బుధవారం జరిగిన ఇండియా కూటమి సమన్వయ సమావేశం అనంతరం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నిరసన కార్యక్రమాల కార్యాచరణను ప్రకటించారు. అక్టోబర్ 2 నుంచి 8 వరకు జిల్లా స్థాయిలో 'సేవ్ డెమోక్రసీ మార్చ్' నిర్వహించాలని నిర్ణయించినట్లు

-2వ పేజీలో

రాజస్థాన్‌తో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలి

మాజీమంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్: సింగరేణి ఆధ్వర్యంలోని జైపూర్ విద్యుత్ విషయంలో రాజస్థాన్‌తో చేసుకున్న ఒప్పందాన్ని వెంటనే రద్దు చేసుకోవాలని మాజీమంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి విద్యుత్ వ్యవస్థ నిర్వహణలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఒకవైపు కరెంటు లేక రైతుల పంటలు కళ్లెదుటే ఎండిపోతుంటే, మరోవైపు మన రాష్ట్రంలో తక్కువ ఖర్చుతో ఉత్పత్తయ్యే విద్యుత్‌ను ఇతర రాష్ట్రాలకు ధారాదత్తం చేసేందుకు సిద్ధపడటం ప్రజా వ్యతిరేక చర్య కాక మరేమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. "మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌కు కావాల్సిన బొగ్గు మన సింగరేణి గనుల్లోనే ఉంది... నడపడానికి కావాల్సిన నీళ్లు పక్కనే ఉన్న గోదావరి నుంచే పుష్కలంగా అందుతాయి. బొగ్గు మనది, నీళ్లు మనవి, స్థలం మనది... అలాంటప్పుడు ఇక్కడ కొత్తగా చేపడుతున్న విస్తరణలో 800 మెగావాట్ల విద్యుత్‌ను రాజస్థాన్‌కు కట్టబెట్టేలా జాయింట్ వెంచర్ ఒప్పందం చేసుకోవడం వెనుక ఆంతర్యం ఏమిటి? మన బొగ్గు, మన నీళ్లు, మన ప్రాంతంలో తయారయ్యే కరెంటుపై హక్కు తెలంగాణదే కదా. ఇటీవల సింగరేణి సంస్థ రాజస్థాన్‌కు చెందిన ఆర్ఆర్వీయూఎన్ఎల్ విద్యుత్ సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం కొత్తగా నిర్మించే థర్మల్ విద్యుత్‌లో 800 మెగావాట్లు రాజస్థాన్‌కు కేటాయి స్తారు" అని హరీశ్ రావు లేఖలో పేర్కొన్నారు.. తెలంగాణ

-2వ పేజీలో





చెప్పుకునేందుకు ఏమీ లేక..

విమర్శలే అస్త్రంగా సీఎం స్పీచ్

- సభకు పొరుగు జిల్లాల నుంచి జనం
- ఒక్క హైదరాబాద్ నుంచే 300 బస్సులు
- మహిళా సంఘాలకు టార్గెట్ ఇచ్చి తరలింపు
- మీ హయాంలో ఉరిసిల్ల.. కేటీఆర్ హయాంలో సిరిశాల అంటున్న జనం

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

సీఎం హోదాలో సభ పెడితే సహజంగా తమకు ఓట్లేసిన ప్రజలకు ఏం చేశామో.. రానున్న రోజుల్లో ఏం చేస్తామో చెబుతారు. ప్రతిపక్ష నాయకుల నియోజకవర్గాలకు వెళ్తే విమర్శలతో పాటు అభివృద్ధి ఏజెండా ఎక్కువగా వినిపిస్తారు. కానీ, సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం సిరిసిల్లలో నిర్వహించిన సభలో రెండున్నరేళ్లుగా తాను ఏం చేశానో చెప్పుకునేందుకు ఏమీ లేనట్లు అనిపించింది. ఈ సభను ఆయన మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్‌ను.. బీఆర్ఎస్‌ను విమర్శించడమే తప్ప ఇన్నాళ్లు ఏం చేశానో చెప్పలేదు. సరే ఇక ముందు ఏం చేయనున్నానో చెప్పలేకపోయారు. ఎంతసేపు ఆయన ప్రసంగం మొత్తం ఎమ్మెల్యే చుట్టూ బీఆర్ఎస్ చుట్టూ సాగింది.

సిరిసిల్లలో జెండా ఎగురవేస్తారా?

సిరిసిల్లలో కాంగ్రెస్ జెండా ఎగురవేసిన వారికి మంత్రిపదవి ఇస్తానని సీఎం రేవంత్‌రెడ్డి ఆఫర్ ఇచ్చారు. ఇక్కడ

-2వ పేజీలో



నేడు కేబినెట్ భేటీ

- ఉద్యోగులకు రెండు డీఏలు.. 22-ఏ భూములపై నిర్ణయం?
- కాళేశ్వరం పునరుద్ధరణ, సాగునీటి ప్రాజెక్టులు, ఎల్‌నినోపైనా చర్చ
- ఇందిరమ్మ బీమా, రాజీవ్ యువ వికాసం, మెట్రో మార్గదర్శకాలపైనా సమాలోచన

హైదరాబాద్,సెప్టెంబరు 30 (ప్రజాతీర్పు)

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన నేడు (గురువారం) సచివాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు రెండు కరువు భత్యాలు (డీఏలు)

-2వ పేజీలో

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే

ఎండిన పంటలు



- పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి
- కేంద్ర బృందంతో నష్టాన్ని అంచనా వేయించాలి
- రాష్ట్రంలో విద్యుత్, సాగు, తాగునీటి సంక్షోభం
- నల్లగొండలో మీడియాతో బీజేపీ రాష్ట్రాధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు

నల్లగొండ, సెప్టెంబరు 30 (ప్రజాతీర్పు)

కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు, నిర్లక్ష్య వైఖరి కారణంగానే పంటలు ఎండి రైతాంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని బీజేపీ రాష్ట్రాధ్య క్షుడు ఎన్.రాంచందర్ రావు ఆరోపించారు. రాష్ట్రంలో విద్యుత్, సాగు, తాగునీటి సంక్షోభంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ జిల్లా కనగల్, నల్లగొండ రూరల్ మండలాల్లోని పలు గ్రామాల్లో ఎండిన వరి పొలాలను బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, ముఖ్య నాయకులతో కలిసి బుధవారం ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం నాగార్జునసాగర్ డ్యామ్‌ను పరిశీలించి అక్కడే విజయవిహార్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. సాగుకు 12 నుంచి 15 గంటల విద్యుత్

-2వ పేజీలో

నేడు కేబినెట్ భేటీ



(మొదటి పేజీ తరువాయి)

మంజూరు, రెవెన్యూ శాఖకు సంబంధించిన 22-ఏ భూముల సమస్యలు, కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరణ, సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, అంచనాల సవరణ తదితర అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రధానంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న రెండు డీఏలకు కేబినెట్ ఆమోదం తెలిపే అవకాశం ఉంది. ఒకటి 3.64 శాతం, మరోటి 2.74 శాతం చొప్పున డీఏలు మంజూరు చేయాలన్న ప్రతిపాదనపై ఇప్పటికే ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిగాయి. కేబినెట్ ఆమోదానికి లోబడి ఈ రెండు డీఏలపై సూత్రప్రాయ అంగీకారం ఉన్నట్లు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు వెల్లడించారు. దసరా నుంచి రెండు డీఏలను అమలు చేయడం వల్ల ప్రభుత్వ ఖజానాపై పడే అదనపు భారం, నిధుల సర్దుబాటు వంటి అంశాలపై ఆర్థికశాఖ ఇచ్చే వివరాలను మంత్రివర్గం పరిశీలించనున్నట్లు తెలుస్తోంది. ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు, పీఆర్సీ తదితర అంశాలు ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది. రాష్ట్రంలో చాలాకాలంగా వివాదంగా ఉన్న 22-ఏ నిషేధిత భూముల జాబితా అంశంపై కేబినెట్ చర్చించనున్నట్లు సమాచారం. ధరణి పోర్టల్‌లో పెండింగ్ సమస్యలు, నిషేధిత జాబితా నుంచి అర్హత ఉన్న భూములకు విముక్తి కల్పించడం, భూ సమస్యల పరిష్కారానికి చేపడుతున్న చర్యలు భేటీలో చర్చకు వచ్చే అవకాశం ఉంది. 22-ఏకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ఉన్నతస్థాయి కమిటీ, కొత్త విధానాలపై ప్రభుత్వం ఇప్పటికే చర్యలు ప్రారంభించింది.

సాగునీటి ప్రాజెక్టులపై చర్చ

కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల పునరుద్ధరణ, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రాజెక్టు ద్వారా సాగునీటిని అందించే అవకాశాలు, చేపట్టాల్సిన మరమ్మతులు తదితర అంశాలపై కేబినెట్‌లో సమీక్ష జరిగే అవకాశం ఉంది. కాళేశ్వరం పునరుద్ధరణ విషయంలో శాస్త్రీయ అధ్యయనాలు, నిపుణుల సూచనల ఆధారంగానే ముందుకు వెళ్లాలని ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది. అదేవిధంగా వివిధ సాగునీటి ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, పెరిగిన వ్యయాల నేపథ్యంలో అంచనాల సవరణ, పెండింగ్ పనులను వేగవంతం చేయడం వంటి అంశాలు చర్చకు రానున్నట్లు తెలుస్తోంది. కృష్ణా, గోదావరి బేసిన్లలో పెండింగ్ ప్రాజెక్టులు, రాష్ట్ర నీటి హక్కులపై ప్రభుత్వం ఇటీవల ప్రత్యేకంగా సమీక్షలు నిర్వహించింది. వాతావరణ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం, దాని వల్ల వ్యవసాయం, సాగునీటి లభ్యతపై పడే ప్రభావం వంటి అంశాలపైనా మంత్రివర్గ సమావేశంలో చర్చ జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. రాబోయే సీజన్‌లో నీటి లభ్యత, సాగు అవసరాలు, ప్రాజెక్టుల్లో నీటి నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై కేబినెట్ దృష్టి సారించనున్నట్లు తెలుస్తోంది.

బీమా, యువ వికాసంపై నిర్ణయం

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం విధివిధానాలు, అమలు తేదీపై కేబినెట్ చర్చించే అవకాశం ఉంది. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా రక్షణ కల్పించే ఈ పథకాన్ని నవంబరు 19న ప్రారంభించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇప్పటికే ప్రకటించారు. 2026-27 బడ్జెట్‌లో ఈ పథకానికి రూ.4,000 కోట్లు కేటాయించారు. అలాగే రాజీవ్ యువ వికాసం పథకం అమలు విధానం, మార్గదర్శకాలు, ప్రారంభ తేదీపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. 2026-27 బడ్జెట్‌లో ఈ పథకానికి రూ.5,800 కోట్లు కేటాయించారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-1ను ఎల్‌అండ్‌టీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం, ఫేజ్-2 విస్తరణకు అవసరమైన నిధులు, నిర్మాణ వ్యయాలపై మంత్రివర్గం సమాలోచనలు చేయనున్నట్లు సమాచారం. మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టు తదుపరి దశకు భూసేకరణ, ప్రాంతీయ రింగ్‌రోడ్డు (ఆర్ఆర్ఆర్) అంశాలు కూడా అజెండాలో ఉండే అవకాశం ఉంది. ఇవేకాక పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసే అంశం, నూతన చేయూత పెన్షన్లు, ఇందిరమ్మ చీరల పంపిణీ, డిసెంబరులో నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు తదితర అంశాలపై కేబినెట్ చర్చించే అవకాశముంది.

2 నుంచి 'సేవ్ డెమోక్రసీ' మార్చ్

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. అక్టోబర్ 6న ప్రతిపక్ష ఎంపీలంతా ఎన్నికల సంఘం కార్యాలయం వరకు మార్చ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. అక్టోబర్ రెండో వారంలో ప్రతిపక్ష నేతలు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసేందుకు సమయం కోరనున్నట్లు ఖర్గే తెలిపారు. ఎన్నికల ప్రక్రియ, రాజ్యాంగ సంస్థలకు సంబంధించిన తమ ఆందోళనలను రాష్ట్రపతికి వివరించనున్నట్లు చెప్పారు. ఇండియా కూటమి నేతల సమావేశం దాదాపు మూడున్నర గంటలపాటు కొనసాగిందని ఖర్గే వెల్లడించారు. పలువురు నేతలు తమ అభిప్రాయాలను వెల్లడించారని, ఉద్ధవ్ ఠాక్రే, హేమంత్ సోరెన్ తదితరులు కూడా మాట్లాడారని చెప్పారు. అన్ని పార్టీలు సమన్వయంతో, ఐక్యంగా పోరాడాలని నిర్ణయించుకున్నాయని తెలిపారు. ఎన్నికల సంఘం ప్రభుత్వ ప్రభావానికి లోనవుతోందని, ప్రజాస్వామ్య సంస్థలను బలహీనపరుస్తున్నారని ఖర్గే ఆరోపించారు. ఎన్నికల్లో అక్రమ పద్ధతులు చోటుచేసుకుంటున్నాయని, ప్రతిపక్ష పార్టీల ప్రజాస్వామ్య కార్యకలాపాలకు ఆటంకం కలుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఇవన్నీ ఖర్గే, ఇండియా కూటమి చేసిన ఆరోపణలేనని గమనించాలి.ఐదు భారీ ర్యాలీలు.. నవంబర్ 1న ఢిల్లీలో మహా సభ అక్టోబర్-నవంబర్ నెలల్లో ఐదు భారీ ర్యాలీలు నిర్వహించనున్నట్లు ఖర్గే ప్రకటించారు. వాటి తేదీలు, వేదికలను త్వరలో ఖరారు చేస్తామని చెప్పారు. నవంబర్ 1న ఢిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 'ఓటు చోరీ' అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమాల ఉద్దేశమని కూటమి నేతలు చెబుతున్నారు.

జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే వరకు ఆందోళన: మమత

మాజీ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ సమావేశం అనంతరం మాట్లాడుతూ.. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని అన్నారు. ఈసీ, ఈవీఎంలపై ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయకపోతే ఉద్యమాన్ని మరింతకాలం కొనసాగిస్తామని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ కూడా వెంటనే రాజీనామా చేయాలని మమత డిమాండ్ చేశారు. "ప్రజాస్వామ్యాన్ని కాపాడుతాం. విద్యార్థులు, యువత, జర్నలిస్టులు మాకు మద్దతు ఇవ్వాలి" అని ఆమె పిలుపునిచ్చారు.

ప్రజాస్వామ్యం ప్రతి వ్యక్తి కంటే పెద్దది: రాహుల్

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. భారత ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేశారని తాము ఆరోపిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకునేలా పోరాడటం ఇండియా కూటమి నేతల వ్యక్తిగత నిబద్ధత అని అన్నారు. "వారు ఎంత పెద్ద పదవిలో ఉన్నా, ఎంత సీనియర్ అయినా పట్టింపు లేదు. భారత ప్రజాస్వామ్యం ఈ దేశంలోని ప్రతి వ్యక్తి కంటే పెద్దది" అని రాహుల్ వ్యాఖ్యానించారు.ప్రతిపక్ష నేతలు భారత రాజ్యాంగానికి 'రక్షకులు'గా వ్యవహరించాలని ఆయన అన్నారు. రాబోయే కొన్ని నెలల్లో దేశంలో కీలక మార్పులు తీసుకురావడానికి ప్రతిపక్షం కృషి చేస్తుందని చెప్పారు.ఎన్నికలు 'చోరీ చేయబడుతున్నాయి' అన్న తమ ఆరోపణను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రతిపక్షం విజయం సాధించిందని రాహుల్ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేశారని ఆరోపిం చారు. ముఖ్యంగా యువతలో ప్రస్తుత పరిణామాలపై వ్యతిరేకత, నిరసన భావన పెరుగుతోందని ఆయన అన్నారు.

2027 ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వేడి

ఇండియా కూటమి ప్రకటించిన వరుస నిరసనలతో కేంద్ర ఎన్నికల సంఘం చుట్టూ కొనసాగుతున్న రాజకీయ వివాదం మరింత ఉధృతమయ్యే పరిస్థితి కనిపిస్తోంది. 2027లో పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ అంశం రాజకీయంగా మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రతిపక్ష కూటమి దేశవ్యాప్త ఆందోళనలకు సిద్ధమవుతుండగా, ఎన్నికల ప్రక్రియపై వస్తున్న ఆరోపణలు, వాటిపై అధికార పక్షం మరియు ఎన్నికల సంఘం వైఖరులు తదుపరి రాజకీయ పరిణామాల్లో కీలకంగా మారనున్నాయి.

"ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఎండిన పంటలు"

(మొదటి పేజీ తరువాయి)

అక్కడే విజయవిహార్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. సాగుకు 12 నుంచి 15 గంటల విద్యుత్ ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో 5 గంటల కూడా సక్రమంగా సరఫరా కావడం లేదని ఆక్షేపించారు.

వరంగల్ డిక్లరేషన్ పేరుతో మోసం..

వరంగల్ 'రైతు డిక్లరేషన్' పేరుతో కాంగ్రెస్ అన్నదాతలకు అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక కనీసం బీమా కూడా అమలు చేయకుండా వచించిందని విమర్శించారు. ఎల్‌నినో ప్రభావం ఉంటుందని తెలిసినా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టకపోవడం దారుణమని మండిపడ్డారు. రాష్ట్రానికి కేంద్ర బృందాన్ని పిలిచి పంట నష్టాన్ని అంచనా వేయించాలని కోరారు. పంటలు ఎండి నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులను ఆదుకునేందుకు కేంద్రం అన్నివిధాలా సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. కృష్ణా జలాల వాటాలో రాష్ట్రానికి ద్రోహం చేసిందే కేసీఆర్ అని విమర్శించారు. 811 టీఎంసీల్లో కనీసం 500 టీఎంసీలు రావాల్సి ఉండగా కేవలం 299 టీఎంసీలకే సంతకంపెట్టారని ఆరోపించారు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచితే రాష్ట్రానికి నష్టం జరుగుతుందని తెలిసినా గత, ప్రస్తుత ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా ఏపీ ప్రభుత్వం తెలంగాణ నికర జలాలను తరలించుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. రూ. 900 కోట్లతో నెట్టెంపాడు, డిండి, కల్వకుర్తి తదితర చిన్న ప్రాజెక్టుల మరమ్మతులు, డీసిల్టింగ్ పనులు పూర్తి చేసి ఉంటే కృష్ణా పరివాహక ప్రాంతంలో ఇంతటి నీటి కొరత ఉండేది కాదని తెలిపారు. చిన్నప్రాజెక్టుల మరమ్మతులు పదిలేసి కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ల కోసం కొత్త ప్రాజెక్టులను తెరమీదకు తెస్తోందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను ప్రభుత్వం బహిర్గతం డిమాండ్ చేశారు.

బొగ్గు కొరత అనడం హాస్యాస్పదం..

థర్మల్ ప్రాజెక్టుల్లో విద్యుదుత్పత్తికి బొగ్గు కొరత కారణమని ప్రభుత్వం చెప్పడం హాస్యాస్పదమని రాంచందర్ రావు అన్నారు. కేంద్రం సింగరేణికి వేలం లేకుండానే తాడిచర్ల బొగ్గు బ్లాక్‌ను కేటాయించి రూ.వందల కోట్ల ఆర్థిక వెసులుబాటు కల్పించిందని పేర్కొన్నారు. సింగరేణి బకాయిలను కేంద్రం ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం తనవాటాను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తోందన్నారు. థర్మల్ విద్యుదుత్పత్తి, హైడల్, సోలార్ ప్రాజెక్టుల నిర్వహణ, జెన్‌కో, డిస్కమ్‌ల సమన్వయం, ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చే విద్యుత్ వినియోగంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. సింగరేణిలో కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా ఉన్నా యాజమాన్యం, పరిపాలనా నియంత్రణ, బదిలీలన్నీ రాష్ట్ర ప్రభుత్వం చేతుల్లోనే ఉన్నాయని గుర్తు చేశారు. ఆయన వెంట బీజేపీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్, మన్నెం రంజిత్ యాదవ్ తదితరులున్నారు.

చెప్పుకునేందుకు ఏమీ లేక..

(మొదటి పేజీ తరువాయి)

మొదటిసారి కేటీఆర్ స్వల్ప మెజారిటీతో విజయం సాధించినట్లు ఎద్దేవా చేశారు. కానీ, ఓ విషయం సీఎం మర్చిపోయినట్లున్నారు. కేటీఆర్ మొదటి ఎన్నికల్లో పోటీ చేసే నాటికి కేవలం ఓ ఉద్యమ నాయకుడు. అక్కడ రెబల్ అభ్యర్థి సైతం బరిలో ఉండగా కేటీఆర్ విజయం సాధించారు. ఆ తర్వాత కేటీఆర్‌ను నియోజకవర్గ ప్రజలు ఓన్ చేసుకున్నారు. ఆయన వారినీ అంతే సొంతం చేసుకున్నారు. ఆ తర్వాతి ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఇదే క్రమంలో ఇక్కడ కాంగ్రెస్‌కు క్షేత్రస్థాయిలో కార్యకర్తలు కూడా లేరు. అలాంటిది మాజీ మంత్రిని ఢీ కొట్టే నాయకుడు తయారు కావడమంటే అత్యశే అని నియోజకర్గ ప్రజలు అంటున్నారు.

ఉరిశాల వ్యాఖ్యలపై..

సిరిసిల్ల అంటే బీఫోర్ కేటీఆర్.. ఆఫ్టర్ కేటీఆర్ అని చూడాల్సి ఉంటుందని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు. అంతకు ముందుకు ఇప్పుడు సీఎం చెప్పినట్లుగా సిరిసిల్ల అంటే ఉరిసిల్ల అనే పేరు ఉండేది. మగ్గాలనే ఉరితాళ్లుగా మార్చుకున్న ఉదంతాలు పతాక శీర్షికలకు ఎక్కేవి. కేటీఆర్ ఎమ్మెల్యే అయిన తర్వాత సిరిసిల్ల రూపురేఖలు మారిపోయాయి. అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచింది. ముఖ్యంగా నేతన్నల జీవితాల్లో కొత్త వెలుగులు వచ్చాయి. బతుకమ్మ చీరలు, విద్యార్థుల యూనిఫాం ఆడర్లతో సిరిసిల్ల నేతన్నల జీవితాల్లో కొత్త వెలుగులు వచ్చాయి. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నరేళ్లలో సిరిసిల్ల నేతన్నలు మళ్లీ పాత కాలం నాటి రోజుల్లోకి నెట్టివేయబడుతున్నారని నియోజకవర్గంలోని ప్రజలు అంటున్నారు. ప్రభుత్వం తరఫున ఆర్డర్లు తగ్గాయి. గత పదేళ్లలో చేతినిండా పని ఉండేది. ఇప్పుడు పనులు తగ్గుముఖం పట్టాయి. ఈ నేపథ్యంలో సిరిసిల్లను ఉరిసిల్ల అంటూ పాత రోజులు గుర్తు చేసిన సీఎం వ్యాఖ్యలపై కొంత నిరసన వ్యక్తమవుతోంది.

పొరుగు జిల్లాల నుంచి జనం

సీఎం సభకు జనసమీకరణ అనే విషయం కాంగ్రెస్ నాయకులకు తలనొప్పి వ్యవహారంగా మారింది. వారం రోజుల ముందు నుంచే రాష్ట్రస్థాయి నాయకులు, మంత్రులు ఇక్కడ పాగా వేసినా, జనం వచ్చే పరిస్థితులు కనిపించకపోవడంతో పొరుగు జిల్లాలతో పాటు ఉమ్మడి కరీంనగర్ నుంచి జనాన్ని తీసుకువచ్చారు. హైదరాబాద్ నుంచే సుమారు 300 ఆర్టీసీ బస్సుల్లో జనాన్ని తరలించారు. దీంతో హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో బస్సులు లేక సాధారణ, రోజువారీ ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. అంతే కాకుండా ఉమ్మడి జిల్లాలోని మహిళాసంఘాలకు టార్గెట్లు ఇచ్చి.. జరిమానా విధిస్తామని అధికారుల నుంచి హుకూం జారీ చేయించి మరీ జనాన్ని తీసుకువచ్చారు. ఇక స్థానికులు సభకు రాకపోవడం వల్లే వారిని దగ్గర చేసుకునేందుకు రేవంత్‌రెడ్డి జిల్లా కేంద్రంలో పాదయాత్ర చేయాల్సి వచ్చిందని గుసగుసలు వినిపించాయి. మొత్తంగా చూసుకుంటే బయటికి సీఎం సభ సక్సెస్ అయినట్లు కాంగ్రెస్ నాయకులు చెప్పుకున్నా.. సభలో సీఎం స్పీచ్ విమర్శలకే పరిమితం అయింది.

రాజస్థాన్‌తో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల ఆస్తి సింగరేణి... అలాంటి సింగరేణి విద్యుత్‌ను, పెట్టుబడిని రాజస్థాన్ అభివృద్ధికి ఎందుకు మళ్లించాలని ప్రశ్నించారు. మన రాష్ట్రమే కరెంటు లేక అల్లాడుతున్న వేళ ఈ తొందరపాటు నిర్ణయం ఎందుకని ప్రశ్నించారు. రైతులకు 24 గంటల విద్యుత్ ఇస్తున్నామని చెప్పి కనీసం 7..8 గంటలు కూడా ఇవ్వలేకపోతున్నారని విమర్శించారు.

ఓటరు నమోదులో ఊరట

రూల్స్-1960' ప్రకారం చట్టబద్ధమైన ఫారం-6ను కేంద్ర న్యాయశాఖ ఆమోదం లేకుండా మార్చడం కుదరదు అయినప్పటికీ 'ఈసీఐనెట్' పోర్టల్‌లో అదనపు 'సర్' డిక్లరేషన్‌ను చేర్చడంపై కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నేతృత్వంలో జరిగిన పూర్తిస్థాయి సమావేశంలో దిద్దుబాటు చర్యలు చేపట్టారు. 'సర్' పూర్తయిన చోట సాధారణ ఫారమే: ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ పూర్తయిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని ఆన్‌లైన్ పోర్టళ్ల నుంచి ఈ అదనపు డిక్లరేషన్‌ను పూర్తిగా తొలగించారు. కొత్త దరఖాస్తుదారులు ఇకపై చట్టబద్ధమైన సాధారణ ఫారం-6ను సమర్పిస్తే సరిపోతుంది.ప్రక్రియ సాగుతున్న చోట యథాతథం: 'సర్' కసరత్తు ఇంకా కొనసాగుతున్న రాష్ట్రాల్లో మాత్రం ముసాయిదా జాబితాల వడపోత కోసం దరఖాస్తుదారులు తమ పూర్వీకుల పాత ఓటరు వివరాలను సమర్పించాల్సిందేనని ఈసీ స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో చాలా రాష్ట్రాల్లో దరఖాస్తుదారుల నెత్తిన పాలుపోసినట్లయింది.



ట్రంప్‌తో ప్రధాని మోదీ ఫోన్ సంభాషణ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని మోదీ ఫోన్‌లో సంభాషించారు. వాణిజ్యం, రక్షణ, ఇంధనం, కీలక సాంకేతికతలతో పాటు ఆయా రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని సమీక్షించుకున్నట్లు ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేలా రెండు దేశాలు సన్నిహిత సంబంధాలను కొనసాగించేందుకు అంగీకరించినట్లు పేర్కొన్నారు. ప్రపంచ శాంతి, భద్రత పెంపొందించేందుకు జరుగుతున్న ప్రయత్నాలతోపాటు ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపైనా అభిప్రాయాలను పరస్పరం పంచుకున్నట్లు తెలిపారు.

రష్యాలో ఉద్యోగ ఆఫర్లకు ఆకర్షితులు కావద్దు!



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30: విదేశాల్లో ఉద్యోగాలంటూ వస్తున్న వార్తలపై భారత విదేశాంగ శాఖ మరోసారి స్పందించింది. రష్యా సాయుధ దళాల్లో భారతీయులను నియమించుకుంటున్నట్లు (జేశీఎం అఅ =బంంఱు) నివేదికలు వస్తూనే ఉన్నాయని, ఇందులో ఉన్న నష్టాలు, ప్రమాదాల గురించి గత రెండేళ్లుగా చెబుతూనే ఉన్నామని పేర్కొంది. విదేశాల్లో ఉద్యోగ అవకాశాల కోసం ప్రయత్నించే భారతీయులు.. ధ్రువీకరించని వ్యక్తులు, ఏజెంట్ల ఆఫర్లకు ఆకర్షితులు కావొద్దని హెచ్చరించింది. ఈ మేరకు విదేశాంశ శాఖ అడ్వైజరీ (వీజూూ ూానజఱంశీతీఎ) జారీ చేసింది.రష్యన్ సాయుధ దళాల్లో చేరితే భారీగా డబ్బు వస్తుందని, ఆ తర్వాత భారత ప్రభుత్వాన్ని ఆశ్రయించి విడుదల కావచ్చని భావించి ఉద్దేశపూర్వకంగా రష్యా సైన్యంలో చేరేందుకు సిద్ధమవుతున్న వారినీ చూశామని కేంద్రం పేర్కొంది. కానీ, ఇది ప్రమాదకరమైన మార్గమని.. ఇటువంటి వాటిని ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రోత్సహించబోమని ఉద్ఘాటించింది.భారత పౌరసత్వాన్ని వదులుకొని, రష్యా పాస్‌పోర్టు తీసుకొని అక్కడి సైన్యంలో చేరేందుకు కొందరు ప్రయత్నిస్తున్నట్లు కూడా తమ దృష్టికి వచ్చిందని కేంద్రం వెల్లడించింది. భారత అధికారులను సంప్రదించకుండానే ఇప్పటికే పలువురు ఇలా చేశారని చెప్పింది. తాత్కాలిక ఆర్థిక ప్రయోజనాల కోసం ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం వల్ల ప్రాణాలకు తీవ్ర ముప్పు ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించింది.విదేశీ పౌరులను రష్యా సాయుధ దళాల్లో చేర్చేందుకు ప్రైవేట్ సంస్థలు, కొన్ని గ్రూపులు ప్రయత్నిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని కేంద్రం తెలిపింది. విదేశాంగశాఖలో నమోదు కాని అనధికార ఏజెంట్ల నుంచి ఉద్యోగ ఆఫర్లు అంగీకరించే ముందు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించింది.

ఉచిత బస్సు ప్రయాణానికి రూ.25 కోట్లు డిమాండ్!



కోల్‌కతా, సెప్టెంబర్ 30: మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కొనసాగించేం దుకు ఉత్తర బంగ్లా స్టేట్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (చీదీూజ) రాష్ట్ర ప్రభుత్వాన్ని అదనంగా రూ.25 కోట్లు కోరింది. ఈ ఏడాది నవంబర్ వరకు మహిళా ప్రయాణికుల ఉచిత ప్రయాణ వ్యయాన్ని భరించేందుకు ఈ నిధులు అవసరమని కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ అశ్విని కుమార్ రాయ్ తెలిపారు. మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం అమలు కోసం పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రెండు విడతల్లో ఎన్‌బీఎస్‌టీసీకి రూ.23.74 కోట్లు విడుదల చేసింది. అయితే ఆ నిధులు ప్రస్తుతం పూర్తయ్యే దశకు చేరుకోవడంతో, నవంబర్ వరకు సేవలను కొనసాగించేందుకు మరో రూ.25 కోట్లు అవసరమని కార్పొరేషన్ పేర్కొంది. ఉచిత ప్రయాణ సదుపాయం అమల్లోకి వచ్చిన తర్వాత ఎన్‌బీఎస్‌టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగినట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా పూజా పర్వదినాల సందర్భంగా నడిచే దూరప్రాంత బస్సులకు ముం దస్తు బుకింగ్స్ కూడా పెరిగాయని చెప్పారు. ఈ బుకింగ్స్‌లో మహిళా ప్రయా ణికుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు వెల్లడించారు.మహిళా ప్రయాణికుల సంఖ్య పెరగడంతో ఉచిత ప్రయాణానికి అయ్యే వ్యయం కూడా పెరిగిందని ఎన్‌బీఎ స్‌టీసీ తెలిపింది. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బస్సు సేవలను కొనసాగించేందుకు అదనపు నిధులు అవసరమని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

శబరిమల నెయ్యి కుంభకోణం.. మూడు జిల్లాల్లో సోదాలు

తిరువనంతపురం, సెప్టెంబర్ 30: శబరిమల ఆలయానికి మిల్మా నెయ్యి సరఫరా కుంభకోణంపై దర్యాప్తు ముమ్మరమైంది. ఈ కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం పత్తనంతిట్ట, కొల్లాం, తిరువనంతపురం జిల్లాల్లోని మూడు ప్రాంతాల్లో బుధవారం సోదాలు నిర్వహించింది. మిల్మా మాజీ అధికారి షైన్ జోసెఫ్ నివాసంతో పాటు నెయ్యి రవాణాకు సంబంధించిన కాంట్రాక్టర్ల ఇళ్లు, వాహనాలను కూడా సిట్ బృందం తనిఖీ చేసింది. సోదాల్లో కేసుకు సంబంధించిన పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. 2025-26 మండల-మకరవిళక్కు యాత్రా సీజన్ కోసం శబరిమల దేవస్వం బోర్డు నెయ్యి కొనుగోలుకు టెండర్ ప్రక్రియ చేపట్టింది. టెండర్‌లో అత్యల్ప ధరగా లీటరుకు రూ.369 కోట్ కాగా, మిల్మా నుంచి నెయ్యి కొనుగోలుకు లీటరుకు రూ.510 చెల్లించేలా నిర్ణయించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. అనంతరం సుమారు 1.65 లక్షల లీటర్ల నెయ్యిని మిల్మా నుంచి కొనుగోలు చేసిన వ్యవహారంలో దేవస్వం బోర్డుకు సుమారు రూ.2.27 కోట్ల ఆర్థిక నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక దర్యాప్తు పేర్కొంది.



గుర్తురతండాలో కొత్త డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ

మల్లంపల్లి, సెప్టెంబర్ 30 (ప్రజా తీర్పు న్యూస్):

గుర్తురతండా గ్రామపంచాయతీ పరిధిలో కొత్తగా మంజూరైన డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన నూతన డిజిటల్ రేషన్ కార్డులను గ్రామపంచాయతీ ప్రతినిధులు, గ్రామ నాయకుల సమక్షంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ రాజు నాయక్ లబ్ధిదారులకు డిజిటల్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ రాజు నాయక్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డిజిటల్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు రేషన్ సరుకులతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ రేషన్ కార్డు పొందని కుటుంబాలు సంబంధిత అధికారులను సంప్రదించి అవసరమైన ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.గ్రామస్థాయిలో ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలయ్యేలా ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు సహకరించాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. కొత్త డిజిటల్ రేషన్ కార్డులు అందడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు అమర్సింగ్, విజిలెన్స్ కమిటీ సభ్యులు రాము నాయక్, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు జోషి, మాజీ సర్పంచ్ నాజీరోద్దీన్, సీనియర్ నాయకులు ఇందల్, వీరన్న, రమేష్ తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు.

రెండున్నరేళ్లలో విద్యుత్ మౌలిక వసతుల బలోపేతం

- కొత్త సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్య పెంపుతో నాణ్యమైన విద్యుత్ సరఫరా

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు , కరీంనగర్) సెప్టెంబర్ 30

వినియోగదారులకు నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంతో పాటు పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా కరీంనగర్ సర్కిల్ పరిధిలో గత రెండున్నరేళ్లుగా పలు విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టినట్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ ఏ. విజయేందర్ రెడ్డి తెలిపారు. లోడ్ పెరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించి 12 పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్య పెంపు, 7 అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు చేసినట్లు వివరించారు. అలాగే 692 ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచడంతో పాటు 548 అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

కొత్త సబ్‌స్టేషన్ల ఏర్పాటు

విద్యుత్ అవసరాలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో 6 కొత్త 33/11 కేవీ సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు విజయేందర్ రెడ్డి తెలిపారు. వీటి ద్వారా విద్యుత్ సరఫరా దూరం తగ్గడంతో పాటు వోల్టేజ్ స్థాయిలు మెరుగుపడే అవకాశం ఏర్పడిందన్నారు. ఇప్పటికే ఉన్న సబ్‌స్టేషన్లపై లోడ్‌ను విభజించడం ద్వారా ఓవర్‌లోడింగ్‌ను నియంత్రించగలిగామని పేర్కొన్నారు.

కెపాసిటర్ బ్యాంకులు, వీసీబీల ఏర్పాటు

వివిధ సబ్‌స్టేషన్లలో 109 కెపాసిటర్ బ్యాంకులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇవి రియాక్టివ్ పవర్ నిర్వహణతో పాటు వోల్టేజ్ ప్రొఫైల్‌ను మెరుగుపరచడంలో సహాయపడతాయని చెప్పారు. అదేవిధంగా సబ్‌స్టేషన్లలో 36 వాక్యూమ్ సర్క్యూట్ బ్రేకర్లు (ఎజడీం) ఏర్పాటు చేశామని, వీటి ద్వారా విద్యుత్ లోపాలను వేగంగా గుర్తించి సంబంధిత విభాగాన్ని వేరు చేయడం, పరికరాలను రక్షించడం, సరఫరాను త్వరగా పునరుద్ధరించడం సాధ్యమవుతుందని వివరించారు.

భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నెట్‌వర్క్

విద్యుత్ వినియోగం నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని టీజీఎన్‌పీడీసీఎల్ పంపిణీ నెట్‌వర్క్‌ను ముందుగానే బలోపేతం చేస్తోందని అధికారులు తెలిపారు. ప్రస్తుత అవసరాలను తీర్చడంతో పాటు రాబోయే సంవత్సరాల్లో పెరిగే విద్యుత్ డిమాండ్‌ను సమర్థవంతంగా నిర్వహించేలా మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు.



సమాచారం దాచలేరు.. ఆర్టీఐతో జవాబుదారీతనమే లక్ష్యం

- అక్టోబర్ 7న రవీంద్రభారతిలో ఆర్టీఐ సాధన కమిటీ ఆవిర్భావ దినోత్సవ అవగాహన సదస్సు

(రాంపెల్లి చంద్రశేఖర్, ప్రజా తీర్పు
తాండూర్ మండలం రిపోర్టర్) సెప్టెంబర్ 30

సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి, తమ హక్కులను చట్టబద్ధంగా సద్వినియోగం చేసుకునేలా చైతన్యపరచడమే లక్ష్యంగా అక్టోబర్ 7న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఆర్టీఐ సాధన కమిటీ ఆవిర్భావ దినోత్సవ అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి ఆదేశాల మేరకు తాండూర్‌లో సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ కల్పన, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాస్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కో-కన్వీనర్ గడప కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లపు రాజు ప్రకాష్ పటేల్ మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ శాఖల నుంచి సమాచారం పొందే విధానం, పౌరులకు ఉన్న హక్కులు, ఆర్టీఐ దరఖాస్తు చేసే ప్రక్రియ తదితర అంశాలపై సదస్సులో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. సమాచార హక్కును ప్రజలు సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. సదస్సుకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పురెళ్ల శ్రీనివాస్, నస్పూర్ జనరల్ సెక్రటరీ తునికి శ్రీనివాస్ రాజు, జిల్లా కోఆర్డినేటర్ పార్వతి అజయ్, తాండూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంపెల్లి చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు చింతల సంతోష్, మండల డిప్యూటీ ప్రెసిడెంట్ తోగరి సతీష్, అనిల్, పప్పుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- తాసిల్దార్ కార్యాలయంలో, సీనియర్ అసిస్టెంట్ రాజలింగు కి వినతి పత్రం ఇస్తున్న ఎంసీపీఐయూ పార్టీ నాయకులు
- ప్రజల నోట్లో బెల్లం పెట్టి కంట్లో కారం చల్లిన కాంగ్రెస్ సర్కార్

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 30



ఈరోజు మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్) ఎం సి పి ఐ యూ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి తాసిల్దార్ ద్వారా ముఖ్యమంత్రి శ్రీ ఎనుమల రేవంత్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ తెలంగాణ సమాజంలో పక్కదారి పట్టించే గ్యారడి మాటలతో ప్రజల మౌలిక సమస్యలైన విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి, నీరు,నీడా, గూడు, గుడ్డ, లాంటి కనీస వసతులు కల్పించడంలో ఘోరంగా వైఫల్యం చెందడంతో పాటు అవినీతిలో కూరుకుపోయింది ఫలితంగా ప్రజల్లో వచ్చిన వ్యతిరేకతను ఉపయోగించుకొని కాంగ్రెస్ పార్టీగా మీరు చేసిన వాగ్దానాలను, ఆర్ గ్యారంటీలను విశ్వసించి ప్రజలు మిమ్మల్ని అధికారంలోకి తెచ్చారు, కానీ ఒకటి రెండు హామీల అమలు తప్ప ఆరు గ్యారంటీల అమలులో పూర్తిగా వైఫల్యం చెందారు, ఫలితంగా ప్రజల యొక్క కొనుగోలు శక్తి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెరగటం లేదు, తెలంగాణ సమాజం తీవ్ర ఆర్థిక ఆందోళనతో జీవించే పరిస్థితిని ఈ రెండు సంవత్సరాల 10 నెలల కాలం పాలనలో స్పష్టమవుతుంది, కావున ఇప్పటికైనా మీరు ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని, ప్రజల జీవన ప్రమాణాలను పెంచి కొనుగోలు శక్తి పెంచే విధంగా విద్య, వైద్య,, ఉద్యోగం, ఉపాధి, కూడు,గూడు, గుడ్డ కు, ఏ విధమైన సంక్షోభం లేని తెలంగాణను తీర్చి దిద్దాలని, నిలువ నీడ లేక 60 గజాల ప్రభుత్వం స్థలంలో ఇల్లు (గుడిసె) వేస్తున్న పేద ప్రజలకు ఇంటి పట్టాలు ఇస్తామని మీ ఎన్నికల హామీలను అమలు చేయకుండా పేద గుడిసె వాసులను ముప్పు తిప్పలు పెట్టుతున్న మీ పాలన వైఫల్యం ను చక్కదిద్దుకోవాలని తక్షణమే ఈ క్రింది డిమాండ్లు అమలు చేయాలని (ఎం సిపిఐ యూ)పార్టీ రాష్ట్ర ప్రభుత్వము ను డిమాండ్ చేస్తుంది 1, 6 గ్యారంటీల హామీల లో భాగంగా వృద్ధులు, వితంతు ఇతర వర్గాలకు నెలకు రూపాయలు 2000 2000 ఇస్తున్న పెన్షన్లు 4000 రూపాయలుగా ఇస్తాం, వికలాంగులకు ఉన్న 4000 వేలను 6000 చేస్తాం అన్న మీ హామీని తక్షణమే దసరా పండుగ కానుకగా పెంచి అందించాలి. 2, మహిళలకు నెలకు 2500 హామీని తక్షణమే అమలు చేయాలి . 3, వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామన్న హామీని అమలు చేయాలి 4 కౌలు రైతులకు సంవత్సరానికి 12000 ఇస్తామన్న వాగ్దానం అమలు చేయాలి. 5, ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12000 రూపాయలు ఇస్తామన్న మీ మ్యానుఫెస్టోలో ఉన్న హామీని అమలు చేయాలి. 6, 60 గజాల ప్రభుత్వ భూముల్లో ఇండ్లు వేసుకున్న వారికి ఇంటి పట్టా ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం చేసి ఇవ్వాలి . 7, భూ కబ్జాదారుల నుంచి ప్రభుత్వం కాపాడే భూములేని పేద ప్రజలకు పంచాలి. 8 ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి- నాణ్యమైన విద్య- ప్రతి మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూలు హామీని అమలు చేయాలి 9 ప్రభుత్వ వైద్యమును ప్రోత్సాహం చేసి ప్రైవేటు వైద్య దోపిడీ నియంత్రించే చర్యలు తీసుకోవాలి. 10, ఉద్యోగ ఖాళీలను పూరించాలి, నిరుద్యోగులకు ఉద్యోగం ఉపాధి వచ్చేవరకు ప్రభుత్వం నెలకు 5000 రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తామన్న మీ ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలని లేనిచో పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రానున్న కాలంలో ప్రజా ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని ఈ మెమోరాండం ద్వారా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్, అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమైక్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దుర్గం లక్ష్మి, కంపల్లి రాధా, తొగరి రాహుల్, శేఖర్ పాల్గొన్నారు



గ్రామ సేవకుడికి ఘన గౌరవం

- 40 ఏళ్ల నిస్వార్థ సేవలకు రాజిరెడ్డికి సన్మానం
- రాజిరెడ్డి సేవలను కొనియాడిన అధికారులు, ప్రజాప్రతినిధులు

(రాంపెల్లి చంద్రశేఖర్, ప్రజాతీర్పు-తాండూర్ రిపోర్టర్) సెప్టెంబర్ 30

తాండూర్ మండలం మాదారం గ్రామపంచాయతీలో సుమారు 40 ఏళ్లుగా పంచాయతీ కార్మికుడిగా సేవలందించిన చిదురాల రాజిరెడ్డికి ఘనంగా వీడ్కోలు పలికారు. మాదారం గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు రాజిరెడ్డి సేవలను కొనియాడారు. సర్పంచ్ కుశనపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎంపీడీఓ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుశనపల్లి లక్ష్మణ్, మీనా దంపతులు రాజిరెడ్డికి నూతన వస్త్రాలు అందించి, శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఉమ్మడి గ్రామపంచాయతీ నుంచి ప్రస్తుత మాదారం గ్రామపంచాయతీ వరకు నాలుగు దశాబ్దాలపాటు నిరంతరాయంగా సేవలందించిన రాజిరెడ్డి సేవలు అభినందనీయమని సర్పంచ్ పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం అందించే చేయూత పింఛన్‌తో పాటు తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు. ఎంపీడీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.. సుదీర్ఘకాలం పంచాయతీకి సేవలందించిన రాజిరెడ్డి శేష జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన సహాయ సహకారాలను అందించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలు, నాయకులు కూడా రాజిరెడ్డికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, అధికారులు, గ్రామస్థులు రాజిరెడ్డిని శాలువాలు, పూలమాలలతో సత్కరించి, తమవంతుగా ఆర్థిక సహాయం అందించారు. సర్సాపూర్ సర్పంచ్ పరపతిరావు, మాదారం ఉపసర్పంచ్ సూరం దామోదర్‌రెడ్డి, వార్డు సభ్యులు గోదెల లక్ష్మి, గొర్లపల్లి బాణేష్, కత్తెర్ల రవికుమార్, గుండేటి లక్ష్మి, సౌమ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీవాణి, కాంగ్రెస్ నాయకులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మెగా స్వచ్ఛభారత్ కార్యక్రమం.

నర్సంపేట, సెప్టెంబర్ 30 ప్రజా తీర్పు ప్రతినిధి)

ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటలో ఈరోజు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో ఘనంగా మెగా స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ ప్రతినిధులు హాజరైనారు కళాశాల మైదానం పరిసర ప్రాణంగాన్ని శుభ్రం చేసే క్రమంలో గడ్డి మొక్కలు చెత్త చెదారాన్ని తొలగించి ప్లాస్టిక్ రహిత ప్రాణంగా గా చేసినా రు ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ పరిశుభ్రత అనేది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతా పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చు నని తెలియజేసినారు. మరొక ప్రతినిధి ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎం రాంబాబు మాట్లాడుతూ ప్రజల్లో పరిశుభ్రత మరియు ఆరోగ్యకరమైన వాతావరణం పై యువతలో అవగాహన పెంపొందిం చడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు వెల్లడించారు కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సంధ్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పరిశుభ్రతను అలవాటు చేసుకోవాలని తమ ఇళ్ల తో పాటు చుట్టుపక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచు కోవలసిన బాధ్యత అందరి పై ఉందన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎం. రాంబాబు కళాశాల ప్రోగ్రాం అధికారి డాక్టర్ సంధ్య , సి ఓ ఈ కమలాకర్, డాక్టర్ రుద్రాణి, మాధవి మరియు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 30



సాధారణంగా సాగుచేసే వరి పత్తి మొక్కజొన్న కాకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన కిసాన్ మేళా కార్యక్రమానికి సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, కృషి విజ్ఞాన కేంద్రం ప్రతినిధులు మహేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు రత్నం సుకుమారి, రామగిరి బానేష్, అక్కల వెంకటేశ్వర్లు, దుర్గం లక్ష్మీనారాయణ, మహేష్ ప్రసాద్ తివారి, ఆత్మ చైర్మన్ లు ఆర్. సత్తయ్య, ఓడేటి హనుమంతు, సింగతి మురళి, రఘునందన్ రెడ్డి లతో కలిసి హాజరై స్టాళ్లను పరిశీలించి, మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు వరి, పత్తి పంటలతో పాటు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండి అధిక లాభాలను అందించే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని తెలిపారు. ఫర్టిలైజర్స్, సేంద్రియ వ్యవసాయం, పామాయిల్ సాగు, డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థలు, మత్స్యశాఖకు సంబంధించిన ఉత్పత్తులు, వ్యవసాయానికి ఉపయోగపడే ఎలక్ట్రానిక్ వాహనాలు రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. సాంకేతికతతో రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించాలని, ఆధునిక వ్యవసాయ సాంకేతికతను వినియోగించుకోవడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకుని, ఉత్పాదకతను పెంచుకోవచ్చని రైతులకు సూచించారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు మార్కెట్ పరిస్థితులు, పంటలకు లభించే ధరలు, సాగు వ్యయం, నీటి లభ్యత తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని అధిక లాభాలను అందించే పంటలను ఎంచుకోవాలని తెలిపారు. ఆయిల్ పామ్, పందిరి సాగు, పండ్ల సాగు వంటి పంటలపై దృష్టి సారించేలా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తూ వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకంలో అందిస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, మత్స్యశాఖ ఆధ్వర్యంలో మత్స్యకారుల కొరకు చేప పిల్లలను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిందని తెలిపారు. ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని సాగు ప్రణాళిక పకడ్బందీగా చేసుకోవాలని, నానో యూరియా, నానో డి ఎ పి వినియోగం వలన కలిగే లాభాలను రైతులకు వివరించాలని తెలిపారు. రైతుల కొరకు జిల్లాలోని లక్షెట్టిపేటలో విత్తన శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులు తెలుసుకోవాలని తెలిపారు. ప్రభుత్వాలు కల్పిస్తున్న రాయితీ, సహకారాన్ని రైతులకు వివరించి పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆరోగ్యమైన పంట ఉత్పాదకత పెంపొందించేలా అధికారులు, స్వయం సహాయక సంఘాల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. సిర్పూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ రైతులు సేంద్రియ ఎరువులను తయారు చేసుకోవాలని, ప్రజలకు ఆరోగ్యకరమైన, సహజసిద్ధమైన పంట ఉత్పత్తులను అందించేలా కృషి చేయాలని తెలిపారు. వరి, మొక్క, పత్తి వంటి సాధారణ పంటలే కాకుండా ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా కల్పిస్తున్న అవకాశాలపై రైతులు చైతన్యవంతులు కావాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, అధికారులు అందిస్తున్న పంట మెలకువలు, సూచనలను పాటిస్తూ తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ పంట దిగుబడి సాధించి, ఆర్థికంగా అభివృద్ధి చెందేలా రైతులు ముందుకు రావాలని తెలిపారు. అనంతరం జిల్లాలో ఉత్తమంగా వ్యవసాయం చేస్తున్న రైతులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, వివిధ సంస్థల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

సిరిసిల్ల బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- ధైర్యం, దైవం కలిసి వెలిసిన ప్రాంతం సిరిసిల్ల
- ప్రజాతీర్పు పాసజా

(పాష సయ్యద్, ప్రజాతీర్పు రాజన్న సిరిసిల్ల) సెప్టెంబర్ 30

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో దైవ చింతన, మన పూర్వీకులు నిజాం రధాకర్లపై చేసిన విరోచిత పోరాటానికి మీరు వారసులు. సిరిసిల్ల అంటే సిరులకు నిలయం, కానీ 10 సంవత్సరాల టిఆర్ఎస్ హయాంలో ఉరి సిల్లగా మారింది. మనిషి నాగరికతకు మొదటి అడుగు వస్త్రం. వస్త్ర పరిశ్రమకు అసలైన చిరునామా సిరిసిల్ల. వేలాది కుటుంబాలు వస్త్ర పరిశ్రమలు నమ్ముకుని జీవనం సాగిస్తున్నాయి. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన చీరలు, అగ్గిపెట్టెలు చీరను పెట్టగల నైపుణ్యం ఇక్కడి చేనేత కార్మికుల సొంతం. సిరిసిల్ల ఉరిసిల్లగా మారితే 2009లో చీమలు పెట్టిన పుట్టలో పాములు చేరినట్లు కేకే మహేందర్ రెడ్డి తయారు చేసుకున్న స్థితిలో కేటీఆర్ చేరి 171 ఓట్లతో చావు తప్పి గెలిచారు. సిరిసిల్ల ప్రజలు వేసిన ఓట్లతో వేల కోట్లు అక్రమ సంపాదన సంపాదించుకొని ప్రపంచంలోనే ధనిక కుటుంబంగా కేసిఆర్ కుటుంబం ఆవిర్భవించింది. 2009 నుంచి 2023 వరకు అరడజనుసార్లు జరిగిన ఎన్నికలలో కేటీఆర్ గెలిచినప్పటికీ చేనేత కార్మికుల ఆత్మహత్యలను ఎందుకు ఆపలేదు? కార్మికుల గల్ఫ్ వలసలు ఎందుకు ఆగలేదు ప్రజలు ఆలోచన చేయాలి. గల్ఫ్ వెళ్లిన కార్మికులు అక్కడ ప్రమాదవశాత్తు మరణిస్తే కనీసం శవాలను తెచ్చుకునే పరిస్థితి కూడా లేదు. 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో గల్ఫ్ కార్మికుల కుటుంబాల కోసం ఒక క్షణమైన ఆలోచన చేయలేదు. గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక పాలసీ చేయాలని ఇక్కడి స్థానిక నాయకులు కోరితే ప్రమాదవశాత్తు విదేశాలలో ఇక్కడ కార్మికులు మరణిస్తే శవాన్ని తేవడంతో పాటు సంబంధిత కుటుంబానికి 5 లక్షల రూపాయలు సహాయం అంది చెప్పాల్సిన ప్రజా ప్రభుత్వం తయారు చేసిందని అన్నారు. 2004,2006,2008 మూడుసార్లు కరీంనగర్ జిల్లా ప్రజలు కేసీఆర్ను ఎంపీగా గెలిపించారని అయినప్పటికీ 2009 లో పాలమూరుకు కేసీఆర్ వలస వచ్చారు. ప్రజలను మోసం చేసిన కల్వకుంట్ల కుటుంబం లక్ష కోట్ల అవినీతి చేసింది. అమెరికాలో ఎన్ని బాత్రూం కడిగిన వేల కోట్లు ఎలా సంపాదించారో సంబంధిత కేటీఆర్ బయట పెట్టాలి. గోదావరి జలాలను అడ్డం పెట్టుకొని రవీందర్ రావు సంతోష్ రావు తారకరామారావు మానేరు ఇసుకను దోచుకున్నది వాస్తవం కాదా, వీటికి సజీవ సాక్ష్యం నేరెళ్ల బాధితులు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాట్లు కీలకపాత్ర పోషించిన లోక్సభ మాజీ స్పీకర్ మీరా కుమారి జగ్జీవన్ రామ్ బిడ్డను ఇక్కడికి తీసుకుని వస్తే పోలీసులతో నిర్బంధించిన మాట వాస్తవం కాదా. మేడ్ మానేరు డ్యాం ముంపులో కొంప పోయిందని కెసిఆర్ కుటుంబ సభ్యులు ఇండ్ల స్థలాలు పొందలేదా? సిరిసిల్ల ప్రజల ఓట్లు కేటీఆర్ కు పచ్చ నోట్లుగా తయారయ్యాయి. వేములవాడ శివయ్య, భద్రాచలం రామయ్యను మోసం చేసినవాడు కేసీఆర్ ఒక్కడు మాత్రమే. వెయ్యి రోజుల ప్రజా పాలనలో 1741 కోట్లు నేత కార్మికుల కోసం ఖర్చు చేయడం జరిగింది. వేములవాడ రాజన్న సిరిసిల్ల జిల్లాకు 1700 కోట్లు నిధులు మంజూరు చేసాం. నూలు డిపో వేములవాడలో ఏర్పాటు చేశాం. వేములవాడ ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకున్నాం. ఎమ్మార్వో



కార్యాలయం సబ్ రిజిస్టర్ కార్యాలయం, మహిళా పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నాం. సిరిసిల్లలో మార్పు రాబోతుంది. ప్రజల కలలో ఆనందం కనిపిస్తుంది. రాబోయే శాసనమండలి ఎన్నికలలో ఒక పద్మశాలి బిడ్డను శాసన మండలకి పంపించాలి. రాబోయే ఎన్నికలలో సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన అభ్యర్థికి మంత్రి వర్గంలో స్థానం కల్పిస్తాం. మానేరు నది మీద కట్టిన చెక్ డాంలు కొట్టుకపోయి కేసీఆర్ ఇంట్లో నోట్ల కట్టలుగా తేలాయి. కాలేశ్వరం ప్యాకేజీ 9 10, 11,12 పూర్తి చేయకుండా పెండింగ్ పెట్టడం వల్ల ఇక్కడ రైతులకు గోదావరి నీళ్లు చేరలేదు. కెసిఆర్ ముఖ్యమంత్రి అయితే హరీష్ రావు కేటీఆర్ ఎర్రబెల్లి దయాకర్ రావు మంత్రులు అయితే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ , సీతక్క మంత్రులు అయ్యారు. కుటుంబ పాలన కావాలో ప్రజా పాలన కావాలో ప్రజలు ఆలోచించుకోవాలి. గత పాలకులు ఎవరికైనా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించారా? 10 సంవత్సరాలు పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించేందుకు సరిపోలేదా? గత పాలకులు కనీసం పేదలకు రేషన్ కార్డులు ఇవ్వలేదని ఆడపిల్లలకు ఇచ్చే బతుకమ్మ చీరలో కమిషన్ కొట్టేసారని సీఎం ఆరోపించారు. బతుకమ్మ చీరలకు 350 కోట్ల రూపాయల బకాయిలు ప్రజా ప్రభుత్వం చెల్లించింది. రేషన్ కార్డులు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు సన్నబియ్యం వంటి పథకాలు గత పాలకులు అమలు చేయలేదు. కోటి ఆరు లక్షల కుటుంబాలకు మూడు కోట్ల 46 లక్షల లబ్ధిదారులకు నేడు సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా సరఫరా చేస్తున్నాం. ఆర్టీసీ బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారు. మహిళల కోసం 12 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఉచిత బస్సు కింద చెల్లించింది. గత పాలకులు ఇచ్చిన బతుకమ్మ చీరలు ఎప్పుడు ఆడపిల్లలు కట్టుకోలేదు. ఈ పండుగకు చిలక చీరలను ప్రభుత్వం పంపిణీ చేస్తుంది. రైతు భరోసా కింద 36000 కోట్లు రుణమాఫీ కింద 20614 కోట్లు రైతులకు చెల్లించాము. 75 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీకు జీతాలు చెల్లిస్తున్నాం, రిటైర్డ్ ఉద్యోగులకు బకాయిలు చెల్లించాం. నేటి పాలనలో శ్రీకాంతచారి తల్లి మహిళా కమిషన్ సభ్యురాలు చాకలి ఐలమ్మ కుటుంబ సభ్యులు మహిళా కమిషన్ సభ్యులుగా నియమించాం. ప్రత్యేక సలహాదారులు సుదర్శన్ రెడ్డి, రాజ్యసభ ఎంపీ వేమూరి నరేందర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు మల్లురవి, చామల కిరణ్ రెడ్డి, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, ప్రభుత్వ సలహాదారు వర్కర్ వేణుగోపాల్, ఎమ్మెల్యేలు వేముల వీరేశం బీర్ల ఐలయ్య, మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్, మేడిపల్లి సత్యం కవంపల్లి సత్యనారాయణ, మదన్మోహన్ రావు లక్ష్మీ కాంతరావు డాక్టర్ సంజయ్ శ్రీ గణేష్ నాగరాజు, కుంభం అనిల్ రెడ్డి నవీన్ యాదవ్, సంపత్ కుమార్, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులందరికీ 'చేయూత' పెన్షన్ పథకం వర్తింపజేయాలి

- ఎమ్మెల్సీ ఎల్ రమణ డిమాండ్...

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 30



చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న అర్హులైన ప్రతి ఒక్క చేనేత కార్మికుడికి 'చేయూత' పెన్షన్ పథకం ప్రయోజనాలు అందేలా అర్హత ప్రమాణాలను విస్తరించాలని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ఎమ్మెల్సీ ఎల్ రమణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారికి ఆయన ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడుతూ.. లిజియో ట్యాగింగ్ నిబంధన సవరించాలి: ప్రస్తుతం జియో ట్యాగింగ్ ద్వారా గుర్తింపు పొందిన చేనేత కార్మికులను మాత్రమే లబ్ధిదారులుగా పరిగణిస్తుండటం వల్ల, నిజమైన అర్హులైన అనేకమంది కార్మికులు ఈ పథకానికి దూరమవుతున్నారు. వలస వెళ్లి వచ్చిన చేనేత కార్మికులకు న్యాయం చేయాలి: ఉపాధి కోసం ముంబై, షోలాపూర్, భివండి, సూరత్, పూణే తదితర ప్రాంతాలకు వలస వెళ్లి, ప్రస్తుతం తిరిగి తెలంగాణకు వచ్చిన చేనేత కార్మికులు జియో ట్యాగింగ్ ప్రక్రియలో నమోదు కాలేకపోయారు. దీనివల్ల వృద్ధాప్యంలో వారికి లభించాల్సిన సామాజిక భద్రత అందకుండా పోయే పరిస్థితి ఏర్పడింది.సహకార సంఘాల సభ్యత్వం ఉన్నవారికి అవకాశం: చేనేత సహకార సంఘాలలో సభ్యత్వం ఉండి, 50 సంవత్సరాలు పైబడి, జియో ట్యాగ్ లేని కార్మికులను కూడా వారి వృత్తిపరమైన అర్హతలు, సభ్యత్వం మరియు ప్రభుత్వ నిబంధనల ఆధారంగా ఈ పథకంలో పరిగణనలోకి తీసుకోవాలి. ప్రత్యామ్నాయ ఆధారాలు పరిశీలించాలి: కేవలం జియో ట్యాగింగ్నే ప్రామాణికంగా తీసుకోకుండా, చేనేత సహకార సంఘాల రికార్డులు, వృత్తి అనుభవ ధ్రువపత్రాలు మరియు ఇతర ప్రత్యామ్నాయ ఆధారాల ద్వారా అర్హతను నిర్ధారించే అవకాశం కల్పించాలి. అర్హులైన ఏ ఒక్క చేనేత కార్మికుడు కూడా సామాజిక భద్రతా ప్రయోజనాలకు దూరం కాకుండా సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి, తగిన మార్గదర్శకాలను జారీ చేయాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. చేనేత వృత్తి పరిరక్షణ, కార్మికుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం దీనిపై సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

మోదీ డిగ్రీ వివరాలు వ్యక్తిగతం

ప్రధాని నరేంద్ర మోదీకి సంబంధించిన విద్యార్హత, డిగ్రీ వివరాలు వ్యక్తిగత సమాచారం అని గుజరాత్ హైకోర్టు తెలిపింది. ఆర్టీఐ ద్వారా ఈ సమాచారం తెలపాల్సిన అవసరం లేదని తెలియజేస్తూ మాజీ సీఎం కేజ్రీవాల్ వేసిన పిటిషన్ను ధర్మాసనం కొట్టేసింది. ప్రధానమంత్రి అయినంత మాత్రాన మోదీ విద్యార్హతలు ప్రజా ప్రయోజనం కిందకు రావని వెల్లడించింది. ప్రధాని విద్యార్హతలు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయని గతంలో కేంద్ర సమాచారశాఖ తెలిపిన విషయాన్ని ఈ సందర్భంగా కోర్టు గుర్తు చేసింది. గుజరాత్ యూనివర్సిటీ వెబ్సైట్లో ఇప్పటికే ఆ సర్టిఫికెట్లు అందుబాటులో ఉన్నాయని, అయినా కేజ్రీవాల్ కేసును కొనసాగించారంటూ సింగిల్ జడ్జి కేజ్రీవాల్పై విధించిన రూ.25వేల జరిమానాను హైకోర్టు సమర్థించింది.



లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేసిన డిఎంహెచ్వో

- డాక్టర్ నరేందర్ రాథోడ్

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 30

అక్టోబర్1వ తేదీన జాతీయ స్వచ్ఛంద రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్త సహాయ ఉద్యమం కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం కోసం మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేంద్ర రాథోడ్ లైన్స్ ఇంటర్నేషనల్ వారి సహకారం తో మధుసూదన్ రెడ్డి, వెంకటేశ్వర్లు,తో కలిసి కరపత్రములను విడుదల చేయడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ అక్టోబర్ ఒకటవ తేదీన నిర్వహించే రక్త సహాయ ఉద్యమంలో అందరూ పాల్గొనాలని రక్తదానం అన్ని దానంలకంటే గొప్పదని అన్నారు రక్త సాయం అందక ఎంతోమంది తమ ప్రాణాలను కోల్పోతున్నారు రక్త సహాయం అందజేయువారికి చాలా పుణ్యమైన కార్యక్రమము రక్తదానం ఒక నొప్పిలేని ప్రక్రియ 18 సంవత్సరము లు నుండి 60 సంవత్సరము ల వరకు వయసు గల వారందరూ 45 కిలోల బరువు గల ఆరోగ్యవంతులు రక్తదానం చేయవచ్చును రక్తం ఎప్పుడైనా ఎక్కడైనా దానం చేయవచ్చును మన శరీరంలోని ప్రతి నాలుగు నెలలకు ఒకసారి రక్త కణాలు మరణించి తిరిగి కొత్త కణాలు జన్మిస్తాయి కావున రక్త దానము చేయడం వలన ఎల్లప్పుడూ తాజాగా ఉండవచ్చును సేకరించిన ప్రతి రక్తము అన్ని పరీక్షలు చేయబడును రక్తము అనేక పరిస్థితులలో రోగికి అవసరము దీనికి ప్రత్యామ్నాయము ఏమీ లేదు రోగి రక్తము ఎక్కువగా కోల్పోయి ఉంటే రోగికి ఆపరేషన్ చేయాలనుకుంటే రక్త నష్టము ఎక్కువ కనుక మనకు కొత్తగా రక్తం ఇవ్వాల్సి ఉంటుంది గర్భవతుల విషయంలో అదేవిధంగా అత్యవసర కేసుల విషయంలో రక్తహీనతకు క్యాన్సర్లకు సికిల్ సెల్ తలసీమియా రోగులకు ఎల్లప్పుడూ రక్తం ఎక్కించవలసి ఉంటుంది కావున రక్తాన్ని మనము తయారు చేయలేము కొనలేము కావున సచ్ఛేందంగా దాతలు ముందుకు రావాలని రక్తం ఇవ్వడం వలన మూడు ప్రాణాలను కాపాడవచ్చని తెలియజేయడం జరిగినది కావున జిల్లాలోని స్వచ్ఛంద సంస్థలు రెడ్ క్రాస్ లైన్స్ క్లబ్ ఇతర ఎన్జీవోలు ఎన్సిసి స్వచ్ఛంద సంస్థలు రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ సిహెచ్వోలు కాకిరాల వెంకటేశ్వర్లు,సంచాలకులు విశ్వేశ్వర్ రెడ్డి,సిబ్బంది లైన్స్ క్లబ్ అధికారులు సభ్యులు పాల్గొన్నారు ఒకటవ తేదీన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్నట్లు లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా చర్యలు చేపట్టినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలియజేసినారు



జగిత్యాల ఐఎంఏ అధ్యక్షుడిగా డా. శశికాంత్రెడ్డి...

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 30.

జగిత్యాల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా డాక్టర్ శశికాంత్రెడ్డి ఎన్నికయినట్లు నిర్వాహకులు ప్రకటించారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ చింత రమేష్, కోశాధికారిగా డాక్టర్ వాసాల శ్రీధర్ ఎన్నికయినట్లు తెలిపారు. కాగా నూతన అధ్యక్షుడు శశికాంత్ రెడ్డిని పలువురు వైద్యులు అభినందించారు.

కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడిగా నేమురి భూమయ్య

- పార్టీ కోసం చేసిన సేవలకు గుర్తింపు..
- జిల్లా స్థాయిలో కీలక బాధ్యతలు

కోరుట్ల, సెప్టెంబర్ 30 (ప్రజాతీర్పు)



కోరుట్ల పట్టణానికి చెందిన నేమురి భూమయ్యను కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా ఆయనకు గాజంగి నందయ్య నియామక పత్రాన్ని అందజేశారు.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, బలోపేతం కోసం గత కొన్నేళ్లుగా నేమురి భూమయ్య అందించిన సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. గతంలో ఆయన కోరుట్ల మండల ఎన్ఎస్యూఐ అధ్యక్షుడిగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా వివిధ బాధ్యతలు నిర్వహించారు.పార్టీ కోసం ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా తాజాగా జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు.తన నియామకానికి సహకరించిన కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు జువ్వాడి శేఖర్రావు, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్లకు నేమురి భూమయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని నేమురి భూమయ్య పేర్కొన్నారు

ఏరియా ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ

- సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- ఆసుపత్రి సమస్యలను నెల రోజుల్లో పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 30.

ఇటీవల కురిసిన వర్షాల కారణంగా జిల్లాలో సీజనల్ జ్వరాలు పెరుగుతున్న నేపథ్యంలో ఏరియా ఆసుపత్రిలో బుధవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, అత్యవసర వైద్య సేవల సన్నద్ధతను సమీక్షించారు. ఆసుపత్రిలోని డయాలసిస్, ఎమర్జెన్సీ రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఆసుపత్రి ఆవరణలో పారిశుధ్యం, మౌలిక వసతులు, అత్యవసర పరిస్థితుల్లో చేపట్టాల్సిన చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నెలకొన్న పార్కింగ్ సమస్యలు, రూఫ్ లీకేజీలు, ధోబీ రూమ్, కిచెన్ తదితర సమస్యలను వైద్యులు, అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలను రాబోయే నెల రోజుల్లోగా పరిష్కరించే విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పార్కింగ్ సమస్య పరిష్కారానికి ఎస్పీ,



మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకొని తగిన చర్యలు చేపడతామని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి పూర్తిస్థాయిలో నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాబోయే రెండు నుంచి మూడు నెలల్లో ఆరోగ్యశ్రీ నమోదు సంఖ్యను పెంచేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆరోగ్యశ్రీ సేవల ద్వారా ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన వనరులు సమకూరడంతో పాటు వైద్యులకు అందే ఇన్సెంటివ్లకు కూడా ఇది తోడ్పడేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలు, వార్డులు, టెర్రస్ ప్రాంతాల్లో పరిశుభ్రతను కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. టెర్రస్పై పేరుకుపోయిన వ్యర్థాలను రెండు వారాల్లోగా పూర్తిగా తొలగించి, మెరుగైన శానిటేషన్ సౌకర్యాలు కల్పించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సూచించారు. అనంతరం నిర్మాణంలో ఉన్నా మెడికల్ కాలేజ్ పనులను పరిశీలించారు. దాదాపు పనులు పూర్తి కాగా మిగతా పనులు పూర్తి చేసి నెల రోజుల్లో వినియోగంలోకి తీసుకురావాలని అన్నారు. వైద్య విద్యార్థులకు కావలసిన వసతులు కల్పించాలని, లైబ్రరీ, స్టడీ రూమ్, కిచెన్ రూమ్ లను పరిశీలించారు. మొత్తం విద్యార్థుల సంఖ్య వివరాలను ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రిన్సిపాల్, జగిత్యాల అర్బన్ తహసీల్దార్, వైద్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహ నిర్మాణానికి శ్రీకారం.. స్థలాన్ని పరిశీలించిన సర్పంచ్

(రాంపెల్లి చంద్రశేఖర్, ప్రజా తీర్పు--తాండూర్ మండలం రిపోర్టర్) సెప్టెంబర్ 30



తాండూర్ గ్రామపంచాయతీ పరిధిలోని మహాత్మా గాంధీ--బాపూజీ ఫూలే వసతి గృహానికి ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని గ్రామపంచాయతీ సర్పంచ్ ముడిమడుగుల సురేష్ బుధవారం పరిశీలించారు. ఆయనతో పాటు ఏఈ వినయ్, వసతి గృహ ప్రిన్సిపాల్, పంచాయతీరాజ్ ఏఈ సాయిలత స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముడిమడుగుల సురేష్ మాట్లాడుతూ, వసతి గృహ నిర్మాణ పనులను ముందస్తు ప్రణాళికతో చేపట్టి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వసతి తదితర మౌలిక సదుపాయాలకు నిర్మాణంలో ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. విద్యార్థులకు సౌకర్యవంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని అధికారులను కోరారు.

పీర్జాదిగూడ కాంగ్రెస్‌లో శాంసన్ జార్జ్‌కు పగ్గాలు!ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియామకం.

- వజ్రేష్ యాదవ్ చేతుల మీదుగా పత్రం
- పీర్జాదిగూడ 10వ డివిజన్ అభివృద్ధికి కృషి
- ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని హామీ.

మేడిపల్లి, సెప్టెంబర్ 30 (ప్రజాతీర్పు)



పీర్జాదిగూడ:మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీర్జాదిగూడ 10వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మేడికొండ శాంసన్ జార్జ్ నియమితులయ్యారు.ఈ మేరకు బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా శాంసన్ జార్జ్‌ను వజ్రేష్ యాదవ్‌తో పాటు జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ కావలి చంద్రయ్య అభినందించారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పీర్జాదిగూడ 10వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని శాంసన్ జార్జ్ తెలిపారు. డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు బాధ్యతగా పనిచేస్తానన్నారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, యువతే దేశ భవిష్యత్తు అని శాంసన్ జార్జ్ పేర్కొన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, సేవాభావం పెంపొందించేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి జెలంద్ర రెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షుడు వి. ప్రభాకర్ రెడ్డి, 10వ డివిజన్ అధ్యక్షుడు బండి శ్రీరాములు గౌడ్, 9వ డివిజన్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, కొల్తూరి సాయి, వి. పరమేష్, మాణికుమార్ బొల్లేదు, సంతోష్ బిల్లనూరు, కమలాకర్ మేడికొండ, రావుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొని శాంసన్ జార్జ్‌కు అభినందనలు తెలిపారు.



ప్రజల చేతిలో సమాచార హక్కు ప్రశ్నించే శక్తికి పదును

- అక్టోబర్ 7న రవీంద్రభారతి లో ఆర్టీఐ సాధన కమిటీ ఆవిర్భావ దినోత్సవ అవగాహన సదస్సు

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 30

సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి, చట్టబద్ధంగా తమ హక్కులను సద్వినియోగం చేసుకునేలా చైతన్య పరచడమే లక్ష్యంగా అక్టోబర్ 7న రవీంద్రభారతి లో ఆర్టీఐ సాధన కమిటీ ఆవిర్భావ దినోత్సవ అవగాహన సదస్సు నిర్వహించ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు.జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి ఆదేశాల మేరకు తాండూర్‌లో సదస్సు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ కృష్ణ చేతుల మీదుగా పోస్టర్‌ను ఆవిష్కరించారు.తెలంగాణ రాష్ట్ర కో-కన్వీనర్ గడప కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లపు రాజు ప్రకాష్ పటేల్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ శాఖల నుంచి సమాచారం పొందే విధానం, ప్రజలకు ఉన్న హక్కులు, ఆర్టీఐ దరఖాస్తు ప్రక్రియపై సదస్సులో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పురెళ్ల శ్రీనివాస్, నస్పూర్ జనరల్ సెక్రటరీ తునికి శ్రీనివాస్ రాజు, జిల్లా కోఆర్డినేటర్ పార్వతి అజయ్, తాండూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంపెల్లి చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు చింతల సంతోష్, మండల డిప్యూటీ ప్రెసిడెంట్ తోగరి సతీష్, అనిల్, పప్పుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



గాంధీనగర్, భరత్‌నగర్‌లో రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం

(వినోద్,ప్రజా తీర్పు,?మౌలాలి,మల్కాజిగిరి) సెప్టెంబర్ 30

మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు మౌలాలి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నూతన రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. మౌలాలి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ నేతృత్వంలో గాంధీనగర్, భరత్ నగర్, హనుమాన్ నగర్, షఫీ నగర్, దీనదయాళ్ నగర్ తదితర ప్రాంతాల్లోని అర్హులైన పేదలందరికీ ఈ స్మార్ట్ కార్డులను అందించారు. ?ఈ సందర్భంగా వినోద్ యాదవ్ మాట్లాడుతూ... పేద ప్రజలకు సంక్షేమ పథకాలు నేరుగా అందాలనే లక్ష్యంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డులు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ?ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకన్న, డిస్ట్రిక్ట్ సెక్రటరీ మంద భాస్కర్, సీనియర్ నాయకులు ఫారూఖ్, హామీ ఫెడరేషన్ అధ్యక్షుడు చింకు శ్రీనివాస్. మైనార్టీ ప్రెసిడెంట్ షకీల్, యాకూబ్, రవి, అప్రోచ్. ?మహిళా నాయకురాళ్లు: మహమూదా, భాగ్యరాణి, జాన్సి, సునీత, పద్మ తదితరులు పాల్గొన్నారు.



మల్కాజిగిరి డివిజన్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు జీడి సంపత్ గౌడ్


(వినోద్, ప్రజా తీర్పు, మల్కాజిగిరి) సెప్టెంబరు 30

మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని వివిధ కమ్యూనిటీ హాళ్లలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు జీడి సంపత్ గౌడ్ పాల్గొని అర్హులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా జీడి సంపత్ గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్లపాటు అధికారంలో ఉన్నప్పటికీ కొత్త రేషన్ కార్డుల జారీపై తగిన చర్యలు తీసుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడంతోపాటు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను చేపట్టిందన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు, స్మార్ట్ రేషన్ కార్డులు అందుతున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జీడి చరణ్జిత్ గౌడ్,సీనియర్ నాయకులు కొండా గౌడ్,గౌసుదిన్ భాయ్, జి ఎన్ వి సతీష్, భాస్కర్, రవీందర్,రవి కిరణ్,గణేష్,ఇంతియాజ్, సతీష్ గౌడ్,పార్థసారథి పాల్గొన్నారు.

గోధుమలకు మద్దతు ధర 25 పెంపు

మరో ఐదు రబీ పంటలకూ పెంచిన కేంద్రం

గోధుమల మద్దతు ధరను కేంద్రం పెంచింది. 2027-28 రబీ మార్కెటింగ్ సంవత్సరానికి రూ.25 పెంచడంతో క్వింటాల్ ధర రూ.2,615కు చేరుకుంది. అలాగే పప్పు ధాన్యాలు, నూనెగింజల ధరలను కూడా క్వింటాల్‌కు రూ.675 వరకు పెంచింది. 2026-27 రబీ మార్కెటింగ్ సంవత్సరం (ఏప్రిల్ నుంచి మార్చి వరకు) గోధుమల క్వింటాల్ ధర రూ.2,585గా ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో గోధుమలు, మరో ఐదు రబీ పంటలపై మద్దతు ధరను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. అలాగే ఢిల్లీలో ఇంటెలిజెన్స్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌కు ఆమోదం తెలిపింది. దేశ రాజధాని ఢిల్లీలో ట్రాఫిక్ వ్యవస్థను మెరుగుపర్చడానికి రూ.1,789.52 కోట్ల అంచనాతో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. రియల్-టైమ్ ట్రాఫిక్ డాటా, అడాప్టివ్ ట్రాఫిక్ సిగ్నళ్లు, ఆటోమేటెడ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ద్వారా ఢిల్లీలోని ప్రస్తుత రహదారి నెట్‌వర్క్‌ను మరింత సమర్థంగా నిర్వహించడానికి ఈ ప్రాజెక్టు దోహదం చేస్తుందని ఆయన చెప్పారు.



మేడ్చల్ నియోజకవర్గం ఎస్సీ విభాగం A-బ్లాక్ అధ్యక్షులుగా నియామకం

(వినోద్, ప్రజా తీర్పు,మేడ్చల్ జిల్లా) సెప్టెంబర్ 30

మేడ్చల్ నియోజకవర్గం ఎస్సీ సెల్ ూ-బ్లాక్ అధ్యక్షులుగా మాట్ల క్రాంతి కుమార్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ అధిష్టానానికి, రాష్ట్ర నాయకత్వానికి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, డా. కవ్వంపల్లి సత్యనారాయణ మానకొండూర్ ఎమ్మెల్యే మరియు టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ కి, తోటకూర వజ్రేష్ యాదవ్ డిసిసి అధ్యక్షులు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మరియు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ కి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కావలి చంద్రయ్య కి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు చెప్పారు. ఈ పదవి తనకు ఒక గొప్ప బాధ్యత అని, అణగారిన వర్గాల గొంతుకగా నిలిచి, వారి హక్కులు, సంక్షేమం మరియు సామాజిక న్యాయం కోసం నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తానని మాట్ల క్రాంతి కుమార్ స్పష్టం చేశారు.



చిన్నారి చైత్రికను ఆశీర్వదించిన జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

నర్సంపేట సెప్టెంబర్ 30 ప్రజా తీర్పు ప్రతినిధి

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం ఖాధర్ పేట గ్రామంలో రిపోర్టర్ మరియు బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి కూస సుదర్శన్ - సరిత ల కూతురు, బీసీ నాయకులు కూస నితిన్ చెల్లెలు చైత్రిక పుట్టిన రోజు కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ చిన్నారి చైత్రికను సుఖసంతోషాలతో నిండు నూరేండ్లు సంతోషంగా చల్లగా ఉండాలని ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పాత్రికేయ మిత్రులు భేతి రజాకర్, చెలుకలపెల్లి రాజు, మల్లాడి వీరారెడ్డి, కొయ్యల భాస్కర్, బీసీ నాయకులు తోట రమేష్, గడ్డం సాయిలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించిన గీతాంజలి

నర్సంపేట సెప్టెంబర్ 30 ప్రజా తీర్పు ప్రతినిధి

గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో భారీగా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. అన్ని రకాల కార్యక్రమాలతో విద్యార్థులలో చదువు పట్ల ఆసక్తిని కలిగించే గీతాంజలి విద్యాసంస్థ ఈ విభిన్నమైన పద్ధతిలో ఫలహార ప్రదర్శనను చేసింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో నర్సరీ నుండి మొదలుకొని యూకేజీ వరకు విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొని వారి ఇంటి వద్ద తయారుచేసిన రకరకాల పిండి వంటలు మరియు వారి సంప్రదాయ రుతులను అందరికీ పరిచయం చేసి విద్యార్థులతో పాటు విందులో పాల్గొని ఆనందించారు అట్టి రుచులను చవిచూసిన వేములపల్లి సుబ్బారావు వారి ఆహారపు అలవాట్లను పిల్లల పట్ల వారు చూపుతున్న శ్రద్ధను చూసి వారికి సలహాలతో పాటు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులకు ముందు ఆరోగ్య ముఖ్యమని అందుకు బలవర్ధమైన పోషక ఆహారంతో విద్యార్థుల కడుపు నింపినప్పుడే వారి ఆరోగ్యం బాగుండి పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరవుతారని, ఏ రుగ్మతలు లేని విద్యార్థులు అన్ని అంశాలలో చురుకుగా పాల్గొని,విజయాలు సాధిస్తారని, అంతేకాకుండా అంతరించిపోతున్న మన పూర్వీకుల ఆహారపు అలవాట్లు వారి ఆరోగ్య రహస్యాలను తెలిపినందుకు విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు పాల్గొని విందు ఆరగించి విద్యార్థులు తెచ్చిన పిండివంటలను రుచి చూసి బుక్తాయాసంతో ఇబ్బంది పడి విద్యార్థుల వాత్సల్యాన్ని చూసి ఆనందించారు.



మందుల అంకిత మృతికి శ్రద్ధాంజలి ఘటించి

- వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన

మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్

నర్సంపేట సెప్టెంబర్ 30 ప్రజా తీర్పు ప్రతినిధి

నర్సంపేట మున్సిపల్ కు చెందిన 30వ వార్డు వాస్తవ్యులు మందుల అంకిత మరణించగా పార్థివ దేహంపై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించిన నర్సంపేట మున్సిపల్ చైర్ చైర్మన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మాదాసి రవి, 22వ వార్డు కౌన్సిలర్ భాణాల ప్రసన్నశ్రీనివాస్, 30వ వార్డు అధ్యక్షులు పెద్దపెల్లి శ్రీనివాస్, కోల చరణ్ గౌడ్, భూక్య గణేష్, చీకటి శివమణి, తదితరులు పాల్గొన్నారు..

ఇల్లందు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నల వర్షం కురిపించిన కౌన్సిలర్ శివ కిరణ్

(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు) సెప్టెంబర్ 30




ఇల్లందు మున్సిపల్ కార్యాలయంలో బుధవారం జరిగిన సాధారణ కౌన్సిల్ సమావేశంలో 22వ వార్డు కౌన్సిలర్ కోర్లపాటి శివ కిరణ్ పలు ప్రజా సమస్యలను లేవనెత్తారు. మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్ట్ లేబర్ గా పనిచేస్తున్న నలుగురు కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం వల్ల వారికి ఇందిరమ్మ ఇళ్లు రాకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని ఎల్-3 నుండి ఎల్-1 కు మార్చి ఇందిరమ్మ ఇళ్లు వచ్చే విధంగా చూడాలని కోరారు. అదేవిధంగా 18, 19, 20, 21, 22, 23, 24 వార్డులలో చాలా చోట్ల మిషన్ భగీరథ పైపులు లేవని, వెంటనే దానికి సంబంధించిన పైప్ లైన్ టెండర్ ను పిలిచి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రానున్న బతుకమ్మ పండుగ నేపథ్యంలో నూతనంగా వేసిన స్తంభాలకు దీపాలు లేవని, వెంటనే లైట్లు ఏర్పాటు చేసి పండుగ నాటికి పూర్తి చేయాలని కోరారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నందు 35 సంవత్సరాలు గా మున్సిపల్ జవాన్ గా విధులు నిర్వహించిన అంజత్ కు పదవి విరమణ శుభాకాంక్షలు తెలుపటం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కిరణ్ మిత్ర, వైస్ చైర్మన్ రాజు, కమిషనర్ సందీప్, శేరిలింగంపల్లి ఆర్వో అంజన్ కుమార్, డి ఈ నవీన్, మేనేజర్ ఇందూరు శ్రీనివాస్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ అభివృద్ధికి ప్రత్యేక చొరవ

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) సెప్టెంబర్ 30



నగర అభివృద్ధికి అవసరమైన నిధులు సాధించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ మేరకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌తో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి నగర అభివృద్ధి, పెండింగ్ నిధుల విడుదల, కొత్తగా విలీనమైన గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన నిధులపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా నగర అభివృద్ధికి సంబంధించిన ప్రత్యేక వినతిపత్రాన్ని ముఖ్యమంత్రికి అందజేశారు. పెండింగ్‌లో ఉన్న రూ.50 కోట్ల నిధులు వెంటనే విడుదల చేయాలి గతంలో కరీంనగర్ నగర అభివృద్ధికి సీఎం అష్యూరెన్స్ కింద మంజూరైన నిధుల్లో ఇంకా రూ.50 కోట్లు విడుదల కావాల్సి ఉందని మేయర్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నిధుల విడుదలలో జాప్యం కారణంగా నగరంలోని పలు అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. ఇప్పటికే మంజూరైన మిగిలిన రూ.50 కోట్లను తక్షణమే విడుదల చేసి, ఆయా అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు సహకరించాలని ముఖ్యమంత్రిని కోరారు.

విలీన గ్రామాల అభివృద్ధికి రూ.300 కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించాలి

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి కొత్తగా విలీనమైన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు భారీగా నిధులు అవసరమని మేయర్ వివరించారు. నగర విస్తరణతో పాటు విలీన ప్రాంతాల్లో ప్రజల అవసరాలు పెరిగాయని, ఆయా ప్రాంతాలను ప్రధాన నగరంతో సమానంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విలీన గ్రామాల్లో సీసీ రోడ్లు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, స్టార్మ్ వాటర్ డ్రైన్లు, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర మౌలిక సదుపాయాల కల్పనకు కొత్తగా రూ.300 కోట్ల సీఎం అష్యూరెన్స్ నిధులను ప్రత్యేకంగా మంజూరు చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

నగర విస్తరణకు అనుగుణంగా అభివృద్ధి పనులు

కరీంనగర్ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని మేయర్ పేర్కొన్నారు. నగరంలోని పాత ప్రాంతాలతో పాటు కొత్తగా విలీనమైన గ్రామాల్లోనూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, "కరీంనగర్ నగర అభివృద్ధే మా ప్రధాన లక్ష్యం. నగరానికి ఇప్పటికే మంజూరై పెండింగ్‌లో ఉన్న రూ.50 కోట్ల సీఎం అష్యూరెన్స్ నిధులను వెంటనే విడుదల చేయడంతో పాటు, కొత్తగా విలీనమైన గ్రామాల సమగ్ర అభివృద్ధికి రూ.300 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరాం. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో నగరానికి అవసరమైన నిధులు సాధించి, అన్ని ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తాం" అని తెలిపారు. కరీంనగర్ నగర విస్తరణకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు, నగరంతో పాటు విలీన గ్రామాలకు అవసరమైన నిధులు కేటాయించి ప్రత్యేక సహకారం అందించాలని ముఖ్యమంత్రిని కోరినట్లు మేయర్ వెల్లడించారు.



జమ్మికుంటలో వైభవంగా విశాల్ మార్ట్ ప్రారంభం

జమ్మికుంట సెప్టెంబర్ 30 ప్రజాతీర్పు

పట్టణంలో కొత్త వ్యాపార సంస్థలు రావడం వల్ల స్థానిక ప్రజలకు మెరుగైన సేవలందడమే కాకుండా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. జమ్మికుంట పట్టణ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన 'విశాల్ మార్ట్' షాపింగ్ మాల్‌ను బుధవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ... వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను అందుబాటు ధరలలో అందిస్తూ ప్రజల ఆదరణ పొందాలని మార్ట్ నిర్వాహకులకు సూచించారు. జమ్మికుంట పట్టణాభివృద్ధిలో వ్యాపార వర్గాల పాత్ర కీలకమని, స్థానికంగా నూతన వ్యాపారాలను ప్రోత్సహించేందుకు తమవంతు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్ రావు, శ్రీనివాస్, రవీందర్ రావు, సత్యంతో పాటు విశాల్ మార్ట్ నిర్వాహకులు, స్థానిక నాయకులు, వ్యాపారులు పాల్గొన్నారు.

9 దొంగతన కేసులు ఛేదించిన మెడిపల్లి పోలీసులు - నిందితుడు అరెస్ట్

- రూ.2.50 లక్షల విలువైన వాహనాలు, మొబైల్ ఫోన్లు స్వాధీనం

మేడిపల్లి, సెప్టెంబర్ 30 (ప్రజాతీర్పు):



మెడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన 9 దొంగతనం కేసులను పోలీసులు ఛేదించారు. ఈ కేసులకు సంబంధించి బబ్లు పాశ్వాన్ (45) అనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల దర్యాప్తులో నిందితుడి వద్ద నుంచి 4 ద్విచక్ర వాహనాలు, 3 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆస్తి మొత్తం విలువ సుమారు రూ. 2.50 లక్షలుగా పోలీసులు తెలిపారు. నిందితుడు ప్రస్తుతం జీడిమెట్ల చింతల్ ప్రాంతంలోని గణేష్ నగర్‌లో నివాసం ఉంటూ కూలీ పనులు చేస్తూ ఉండేవాడని, అసలు స్వస్థలం జార్ఖండ్ రాష్ట్రంలోని గిరిడిహ్ ప్రాంతమని వెల్లడించారు. ఈ కేసులో మరిన్ని వివరాలపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.



గుండె పోటు తో వ్యక్తి మృతి

- అరణ్య రోధనాల మధ్య కుటుంబ సభ్యులు
- అనబత్తుల ఐలయ్య పార్థివ దేహానికి ఘన నివాళి
- ఎస్సీ ఎస్టీ సెల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు
- గొల్లపల్లి రజనీకాంత్

కురవి సెప్టెంబర్ 30(ప్రజా తీర్పు విలేఖరి)

కురవి మండలం మోదుగుల గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అనబత్తుల ఉపేందర్ (తండ్రి) అనబత్తుల ఐలయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న వెంటనే ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గొల్లపల్లి రజనీకాంత్ వారి పార్థివదేహానికి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా గొల్లపల్లి రజనీకాంత్ అనబత్తుల ఐలయ్య పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి,అనబత్తుల ఉపేందర్ కి మరియు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అనంతరం మోదుగులాగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ చింతమల్ల ప్రవీణ్ కుమార్, అయ్యగారిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ మాధవి – నాగన్న, పిల్లిగుండ్ల తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోత్ రమేష్ తదితరులతో కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనబత్తుల ఐలయ్య మృతి ఆ కుటుంబానికి తీరని లోటని,ఈ విషాద సమయంలో అనబత్తుల ఉపేందర్ కి మరియు వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని గొల్లపల్లి రజనీకాంత్ తెలిపారు.అనంతరం అనబత్తుల ఐలయ్య ఆత్మకు శాంతి చేకూరాలని,కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.

సీట్ బెల్ట్ లేదని బైకర్లకు జరిమానా

ఒడిశాలో ట్రాఫిక్ జరిమానాల్లో అవకతవకలపై కాగ్ ఆగ్రహం వ్యక్తం చేసింది. సీట్ బెల్ట్ ధరించలేదని బైకర్లకు, హెల్మెట్ పెట్టుకోలేదని కార్ల చోదకులకు జరిమానాలు వేసిన ఉదంతాలను ఆడిట్ ద్వారా వెలుగులోకి తెచ్చింది. 2019-2024 మధ్య కాలంలో వాహన్, ఈ-చలాన్ డాటాను విశ్లేషించిన కాగ్ ద్విచక్ర వాహనదారులుగా నమోదైన వారిపై సీట్ బెల్ట్ ధరించలేదని 2,988 కేసులు నమోదు చేసి రూ.29.88 లక్షల జరిమానా విధించినట్టు గుర్తించింది.



వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందించాలి

రైతాంగానికి నిరంతర విద్యుత్ సరఫరాపై బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా..

జమ్మికుంట సెప్టెంబర్ 30 ప్రజాతీర్పు

రైతులకు సకాలంలో సాగునీరు అందక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో, విద్యుత్ సరఫరాలో అంతరాయాలను నిరసిస్తూ ఇల్లందకుంట మండలం బీజేపీ మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో జమ్మికుంట కొత్తపల్లి కరెంట్ ఆఫీస్ ముందు బుధవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తక్కువ వర్షపాతం, ఎల్-నినో ప్రభావంతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని డిమాండ్ చేశారు. కొత్తపల్లి విద్యుత్ శాఖ ఏ ఈ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమం లో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కంకణాల రవీందర్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు తుపాకుల సతీష్, మండల వైస్ ప్రెసిడెంట్ చింతల ఐలయ్య, మహిళా మోర్చా మండల అధ్యక్షులు గుడికందుల పావని, జంగం సమ్మయ్య, గురుకుంట్ల సంజీవ్,తిప్పరబోయిన సమ్మయ్య, ఇంగ్లే రమేష్,ఆళ్ల గోపాల్ రెడ్డి,చిలుక రమేష్,కోడం భరత్ రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'ఓటు చోరీ'పై ఐక్య పోరాటం.. అక్టోబర్ 2-8 వరకు జిల్లాల్లో 'సేవ్ డెమోక్రసీ' ర్యాలీలు

ఎన్నికల సంఘం చేపట్టిన 'సర్'లో అక్రమాలు, అవకతవకలకు నిరసనగా దేశవ్యాప్తంగా 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి' ర్యాలీలు నిర్వహించాలని ఇండియా కూటమి నిర్ణయించింది. దీనికి సంబంధించి కూటమి బుధవారం ఒక కార్యాచరణ ప్రణాళికను ఖరారు చేసినట్టు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వెల్లడించారు. ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలన్న డిమాండ్‌ను అన్ని పార్టీలు ఏకగ్రీవంగా అంగీకరించాయని ఆయన చెప్పారు. ఖర్గేతో పాటు కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, టీఎంసీ అధ్యక్షురాలు మమతా బెనర్జీ, జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, ఆర్జేడీ చీఫ్ తేజస్వి యాదవ్, ఎన్సీపీ (ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలే తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. యువతను, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేస్తూ అక్టోబర్ 2-8 మధ్య దేశ వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ప్రజాస్వామ్య పరిరక్షణ ర్యాలీలు నిర్వహించాలని అన్ని పార్టీలు నిర్ణయించినట్టు ఖర్గే తెలిపారు.

సాయుధ పోరాట యోధుడు తూమోజు నారాయణ చారి జయంతి వేడుకలు

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) సెప్టెంబర్ 30



తెలంగాణా సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ తూమోజు నారాయణ చారి 115వ జయంతి వేడుకలు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు ఆధ్వ ర్యంలో నిర్వహించారు. కోహెడ మండలం కేంద్రంలో బుధవారం జరిగిన ఈ కార్యక్ర మంలో నారాయణ చిత్రప టానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. అనంతరం సాయి కృష్ణ హాస్పిటల్ లోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా రాజు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ మండలం మహమ్మదాపూర్ అడవుల్లో ఉన్న భూషణం గుట్టల్లో నాడు 200 మంది సాయుధ రజాకార్ల దాష్టికానికి బలై అసువులు బాసిన అమరులలో మొదటి వారు కోహెడ మండలం వింజపల్లి గ్రామవాస్తవ్యులు తూమోజు నారాయణ చారి అని రాజు పేర్కొన్నారు. వారి ఆశయాల సాధన కోసం బీసీలు స్ఫూర్తి పొందాలని అన్నారు. చరిత్రను పదవ తరగతి పాఠ్య పుస్తకాలలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా వారి జయంతి, వర్ధంతి లను ప్రభుత్వం అధికారికంగా జరపాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ జెఏసీ జిల్లా ఉప అధ్యక్షులు, సామాజిక కార్యకర్త డాక్టర్ వేల్పుల జయ శంకర్, ఆటోయూనియన్ అధ్యక్షులు చంద్రయ్య, భూమయ్య, మల్లయ్య, ఏస్ రమేష్, రాజు, మహేష్, రవీందర్ పాల్గొన్నారు.

అత్యాచార నిందితుడికి కారాగార శిక్ష

రూ.5,01, 000 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి సంచలన తీర్పు

హుస్నాబాద్ సెప్టెంబర్ 30 రవీందర్ ప్రజా తీర్పు

అత్యాచార నిందితుడికి సుమారు ఏడేళ్ల తర్వాత కఠిన కారాగార శిక్ష పడడం నియోజకవర్గం లో చర్చనీయాంశమైంది. హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మహిళా అత్యాచారం కేసులో నిందితుడు దండవేని ఇస్తారి (58) అనే వ్యక్తికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష తో పాటు రూ.5,01,000 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి వై. జయప్రసాద్ సంచలన తీర్పును బుధవారం వెల్లడించారు.వివరాల్లోకి వెళితే... కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలో, ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి, ఒంటరిగా ఉన్న మహిళపై దండవేని ఇస్తారి (58) అనే వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోహెడ పోలీస్ స్టేషన్‌లో 2019 ఏప్రిల్ 27న కేసు నమోదయింది. ఈ కేసులో దర్యాప్తు అధికారి అప్పటి హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ సమగ్ర దర్యాప్తు నిర్వహించి, పూర్తి సాక్ష్యాధారాలను సేకరించి పటిష్టమైన ఛార్జిషీట్‌ను న్యాయస్థానంలో దాఖలు చేశారు. విచారణ సందర్భంగా ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాదుల ఆత్మరాములు వాదనలు వినిపించగా, ప్రస్తుత హుస్నాబాద్ సీఐ కే. శ్రీధర్ , సాక్షాలు నమోదు చేసిన ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, లైజనింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి , సీడీఓ జె. వేణు గోపాల్ , భరోసా ఇన్చార్జ్ అధికారి ఇన్స్పెక్టర్ బి.దుర్గా, భరోసా లీగల్ అధికారి సౌమ్య, భరోసా సిబ్బంది సమన్వయంతో కేసు విచారణలో సహకారం అందించారు. కోర్టుకు సమర్పించిన సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలు మరియు ఇతర ఆధారాలను పరిశీలించిన సిద్దిపేట మొదటి ఏడీజే న్యాయస్థాన న్యాయమూర్తి వై. జయ ప్రసాద్ నిందితుడిని దోషిగా నిర్ధారించి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,01,000 జరిమానా విధిస్తూ సంచలన తీర్పు వెల్లడించారు.నిందితుడికి శిక్ష పడడంలో కృషి చేసిన అధికారులను, సిబ్బందిని సిద్దిపేట సిపి రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ అభినందించారు. సమాజంలో మహిళల భద్రతకు తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని, నేరస్థులకు శిక్ష పడేలా చేయడంలో రాజీ పడబోమని ఈ సందర్భంగా సీపీ స్పష్టం చేశారు.

సూర్యాపేట జిల్లాలో ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు 45 రోజుల పాటు ఉచిత శిక్షణ

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) సెప్టెంబర్ 30



ఉచిత వసతి, పౌష్టికాహారంతో కూడిన భోజనం, రాత పరీక్షకు ప్రత్యేక శిక్షణ, ఫిజికల్ ఈవెంట్స్‌లో సాధన సూర్యాపేట జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులు పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, మరియు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ కె. నరసింహ సంయుక్త ఆధ్వర్యంలో ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల కోసం (45) రోజుల పాటు ప్రత్యేక ప్రిలిమ్స్ క్రాష్ కోర్సు, ఉచిత శారీరక సామర్థ్య శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. నేటి నుండి అభ్యర్థులు శిక్షణ కొరకు సూర్యాపేట జిల్లా వాసులు దరఖాస్తు చేసుకోవాలని , ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపికైన అభ్యర్థులకు పూర్తి ఉచితంగా వసతి మరియు భోజనం అందించనున్నారు. పోలీస్ ఉద్యోగాల రాత పరీక్షల కోసం అనుభవజ్ఞులైన అధ్యాపకులతో సమగ్ర సిలబస్‌పై ప్రత్యేక తరగతులు నిర్వహించడంతో పాటు, పోలీస్ గ్రౌండ్‌లో నిపుణులైన శిక్షకుల పర్యవేక్షణలో ప్రతిరోజూ ఫిజికల్ ఈవెంట్స్‌లో శిక్షణ అందించనున్నారు. ఈ ఉచిత శిక్షణ కార్యక్రమంలో పాల్గొనదలచిన అర్హులైన అభ్యర్థుల నుంచి గూగుల్ ఫారం ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. అభ్యర్థులు కింది లింక్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలి. ఆన్‌లైన్ దరఖాస్తు లింక్లో గూగుల్ ఫారం లింక్‌ను చూపబడుతుంది. అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే సమయంలో తమ వ్యక్తిగత వివరాలు, విద్యార్హతలు మరియు అవసరమైన ధ్రువపత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ఎంపిక, శిక్షణకు సంబంధించిన తదుపరి వివరాలు సంబంధిత అధికారులు తెలియజేస్తారు. జిల్లాలోని అర్హులైన నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, కల్పిస్తున్న ఉచిత శిక్షణ, భోజనం, వసతి సదుపాయాలను వినియోగించుకుంటూ పోలీస్ ఉద్యోగాల సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్, తేజస్ నందలాల్ పవార్ మరియు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ కె. నరసింహ పిలుపునిచ్చారు.

సంఘ్ పరివార్ లేని భారత్ ను ఊహించే స్థితిలో ప్రపంచమే లేదు

- హిందూ దేవుళ్ల మధ్య విభజన సృష్టించేందుకు కాంగ్రెస్ కుట్ర
- దైవాన్ని చీల్చాలనుకుంటే హిందూ సమాజం తిరగబడటం తథ్యం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) సెప్టెంబర్ 30



సంఘ్ పరివార్ లేని భారత్ ను ఊహించుకునే స్థితిలో ప్రపంచమే లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ లేని భారత్ ను చూడాలని దేశ ప్రజలంతా ఎదురు చూస్తున్నారని, అందులో భాగంగా ఒకనాడు దేశమంతా విస్తరించిన కాంగ్రెస్ ను నేడు 3, 4 రాష్ట్రాలకే పరిమితం చేశారని చెప్పారు. కాంగ్రెస్ ముక్త్ భారత్ బీజేపీ లక్ష్యమని అన్నారు. సంఘ్ పరివార్ నీడ లేని సిలబస్ ను రూపొందించాలంటూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నేతలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలను ఆదేశించడం విడ్డూరమన్నారు. బుధవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ వద్ద మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు తదితరులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. 840 కోట్ల రూపాయల అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) నిధులతో చేపట్టిన అనేక పనులకు సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. ఈ నిధులతో నగరంలో చెత్త నిర్వహణ, పాత చెత్త డంప్‌యార్డుల శుద్ధీకరణ, నదీతీర అభివృద్ధి, పట్టణ రవాణా మెరుగుదల, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధి, పునరావాసం, వరదల ప్రభావాన్ని తగ్గించే మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు స్టార్ట్ చేస్తున్నట్టు మంత్రి సంజయ్ పేర్కొన్నారు. స్మార్ట్ సిటీ మిషన్ కింద 5 కోట్ల 70 లక్షల రూపాయల వ్యయంతో సెంట్రల్ లైబ్రరీని ప్రారంభించాం. 16 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, డీఆర్ఎఫ్ బిల్డింగ్ ను ప్రారంభించుకున్నాం. కశ్మీరీ గడ్డలో 6 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ప్రారంభించుకున్నాం. వర్షపు నీటి డ్రెయిన్ల నిర్మాణం కోసం 21 కోట్ల రూపాయలతో పనులకు శంకుస్థాపన చేశాం. ముఖ్యంగా కరీంనగర్ టవర్ సర్కిల్ వద్ద పార్కింగ్ సమస్యను పరిష్కరించేరందుకు 25 కోట్ల రూపాయలతో మల్టీ లెవల్ కార్ పార్కింగ్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టినట్టు తెలిపారు.అక్టోబర్ 4న కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణకు వస్తున్నారు. కరీంనగర్ ప్రతిమ మెడికల్ కళాశాల కార్యక్రమంతోపాటు మెదక్ జిల్లాలో జరిగే కార్యక్రమంలో అమిత్ షా పాల్గొంటారని అన్నారు. సంఘ్ పరివార్ నీడలేని సిలబస్ ను రూపొందించాలని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలకు సీడబ్ల్యూసీ చెప్పడం ఆశ్చర్యమేస్తోంది. సంఘ్ పరివార్ నీడలేని సిలబస్ ను ఎందుకు మార్చాలి? సంఘ్ పరివార్ లేని భారత్ ను ఊహించుకునే స్థితిలో ప్రపంచమే లేదు. కాంగ్రెస్ లేని భారత్ ను చూడాలని దేశ ప్రజలంతా ఎదురు చూస్తున్నారు. అందుకే కాంగ్రెస్ 3, 4 రాష్ట్రాలకే పరిమితమైంది. 370 ఆర్టికల్ ను మళ్లీ ప్రవేశపెట్టాలని సిలబస్ లో చేరుస్తారా. కాశ్మీర్ పాకిస్తాన్ లో అంతర్భాగమని చెబుతారా? అయోధ్యలో రామ మందిరం లేదు బాబ్రీ మసీదు ఉందని చెబుతారా? సర్జికల్ స్ట్రయిక్స్ లేవు... పాకిస్తాన్ వాళ్లే వచ్చి దాడులు చేయాలని చెబుతారా? సైనికులకు మోదీ స్వేచ్ఛ ఇచ్చారు... ఇవ్వొద్దని సిలబస్ లో చెబుతారా?అని నిలదీశారు. దేశాన్ని కాంగ్రెస్ పార్టీ చీలుస్తోంది. హిందూ సమాజాన్ని చీల్చాలని కాంగ్రెస్ పెద్ద ఎత్తున కుట్ర చేస్తోంది. అందులో భాగంగానే సీఎం హిందూ దేవుళ్ల మధ్య విభజన సృష్టిస్తున్నారు. దేశమంతా హరహర మహాదేవ్ అని మార్మోగుతోంది. మోదీ ప్రాతినిధ్యం వహిస్తోంది వారణాసి నుండే కదా. సర్వే జన సుఖినోభవంతు అన్నదే హిందూ ధర్మం అని తెలిపారు. రాముడిని బీజేపీకే పరిమితం చేసినందుకు సీఎంకు థ్యాంక్స్ చెప్పాలేమో. దేవుళ్లను విభజిస్తున్న సీఎంను చూసి కాంగ్రెస్ నేతలే అసహ్యించుకుంటున్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్నప్పుడు బాధ్యతాయుతంగా మాట్లాడాలి. రాముడు, శివుడి పేరుతో దైవాన్ని చీల్చాలనుకుంటే హిందూ సమాజం తిరగబడటం తథ్యంవని హెచ్చరించారు. ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తి సంస్థ. బీజేపీకి సంబంధమేముంది? ఎన్నికల కమిషన్ వ్యవస్థపై విష ప్రచారం చేసి భ్రష్టు పట్టించాలని కాంగ్రెస్ చూస్తోందని ఆరోపించారు.ఏబీవీపీ మంచి ఆర్గనైజేషన్ అని సీఎం గుర్తించినందుకు థ్యాంక్స్. ఏబీవీపీ బీజేపీ అనుబంధ సంస్థ కానేకాదు. ఒకే భావజాలంతో పనిచేస్తున్నాం. ఆ విషయం సీఎం గుర్తుంచుకోవాలి. కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందూ దొందే. తిట్టుకోవడం, విమర్శించుకుంటూ 6 గ్యారంటీలను పక్కదారి పట్టిస్తున్నారు. తెలంగాణ ప్రజలు మార్పు కోరుతున్నారు. ఆ దిశగా బీజేపీ ఆ రెండు పార్టీలతో ఫైట్ చేస్తున్నట్టు మంత్రి బండి సంజయ్ తెలిపారు.



గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల పితృ వియోగం

- అనుబత్తుల ఐలయ్య మృతికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

కురవి సెప్టెంబర్ 30(ప్రజా తీర్పు విలేఖరి)

కురవి మండలం మోదుగులగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనుబత్తుల ఉపేందర్ (తండ్రి) అనుబత్తుల ఐలయ్య మృతి చెందడంతో కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగాని శ్రీనివాస్ గౌడ్,మోదుగులగూడెం గ్రామానికి వెళ్లి ఐలయ్య భౌతికకాయానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అనుబత్తుల ఐలయ్య మృతి కుటుంబ సభ్యులకు, గ్రామ ప్రజలకు తీరని లోటని అన్నారు.

వారి ఆత్మకు శాంతి చేకూరాలని,కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ అధ్యక్షులు,మాజీ కురవి జడ్పిటిసి,మాజీ కురవి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వీరభద్ర గౌడ్,డీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్,కురవి ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి,సర్పంచుల ఫోరం అధ్యక్షులు,మొగిలిచర్ల సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి,జిల్లా సెక్రటరీ రాం నాయక్, మండల ఉపాధ్యక్షులు లింగ నాయక్, తుకారం నాయక్,కురవి మండల కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సుంచు శేఖర్,శ్యామల శ్రీను,మండల కార్యదర్శి బండి మల్లయ్య,గుండ్రాజ్‌మడుగు శేఖర్,మోదుగులగూడెం గ్రామ సర్పంచ్ చింతమల్ల ప్రవీణ్ కుమార్,గౌతమి వెంకన్న, మోదుగుల గూడెం గ్రామ ఉప సర్పంచ్ దయ్యాల శ్రీధర్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడీల పుల్లయ్య,బస్వ మనోహర్ (మణి),అనుబత్తుల వెంకటేష్,అనబత్తుల వీరేందర్,అనబత్తుల సురేష్,తీగుల్ల మల్సూర్, గరిపెల్లి వీరన్న,రాసాల అశోక్,చిలకబత్తిని స్పందన కుమార్,అనుబత్తుల కొమరయ్య,కోడి బచ్చయ్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలి: ఎం సి పి ఐ యు

ఎం సి పి ఐ యు పార్టీరాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యు లు వరికుప్పల వెంకన్న

(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి)30



కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజు వరికుప్పల వెంకన్నసూర్యాపేట మండల కార్యాలయంలో ఎం ఆర్ ఓ గారికి మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో విఫలం చెందారని హామీలలో భాగంగా వృద్ధులు వితంతువులు వికలాంగులకు పెన్షన్లు పెంచాలని దసరా పండుగ కానుకగా అందించాలని మహిళలకు 2500 హామీ తక్షణమే అమలు చేయాలని వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12,000 రూపాయలను అమలు చేయాలని కౌలు రైతులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12,000 హామీని అమలు చేయాలని 60 గజాల ప్రభుత్వ స్థలంలో ఇండ్లు వేసుకున్న వారికి ఇంటి పట్టా ఇచ్చి డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని ప్రభుత్వ భూములను కాపాడి భూమిలేని పేద ప్రజలకు పంచాలని ప్రభుత్వ వైద్యం ప్రోత్సహించి ప్రైవేటు వైద్య దోపిడిని నియంత్రించే చర్యలు తీసుకోవాలని ఉద్యోగ కాలీ లను భర్తీ చేయాలని నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి వచ్చేవరకు ప్రభుత్వం నెలకు 5000 నిరుద్యోగ భృతి ఇవ్వాలని ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు లింగంపల్లి రాజు వైభవ్ చంద్రపట్ల పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



మండల సర్వసభ్య సమావేశంలో ప్రజోపయోగ తీర్మానాలు

నర్సంపేట రూరల్, ఖానాపూర్, సెప్టెంబర్ 30, ప్రజా తీర్పు ప్రతినిధి:

మండల కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి పిఏసిఎస్ (గ్రూజూ) చైర్మన్ శ్రీ వల్లె శ్రీనివాస్ గౌడ్, ఏఎంసి (ఊవీజ) వైస్ చైర్మన్ శ్రీ హరిబాబు, మండల ప్రత్యేక అధికారి (ణుణూ) శ్రీ నారాయణరెడ్డి, ఎంపిడిఓ (ఫీణూ) శ్రీమతి అద్వైత, ఎంఆర్ఓ (వీ=ూ) శ్రీ రమేష్ లతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, మండల స్థాయి అధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ?ఈ సందర్భంగా మండలంలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల పురోగతిపై మరియు 18 శాఖలకు సంబంధించిన పలు కీలక అంశాలపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సమగ్రంగా చర్చించారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పలు నిర్ణయాలు తీసుకున్నారు.

?సమావేశంలో ఆమోదించిన ముఖ్యమైన తీర్మానాలు:

వడ్డీ లేని రుణాలు: రైతులకు, లబ్ధిదారులకు అందజేసే వడ్డీ లేని రుణాలకు ఎలాంటి కమిషన్ ఫీజులు వసూలు చేయకుండా పారదర్శకంగా రుణాలు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ?పాఠశాలల్లో శ్రమదానం: ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, పరిశుభ్రత కోసం ప్రతి నెల 1వ మరియు 3వ శనివారాల్లో సంబంధిత గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో బడుల్లో 'శ్రమదానం' కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఎస్టీ గిరిజన కుటుంబాలకు సోలార్ ప్యానెళ్లు: మండలంలోని ఎస్టీ గిరిజన కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వ పథకాల ద్వారా ఉచితంగా/రాయితీపై సోలార్ ప్యానెళ్లను అమర్చేలా అధికారులు చొరవ చూపాలని తీర్మానించారు. ?మండల సర్వతోముఖాభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ఈ తీర్మానాలను త్వరితగతిన అమలు చేయాలని నాయకులు కోరారు.


లంచాల మత్తులో ఫారెస్ట్ అధికారులు..

- డబ్బులు ఇస్తేనే బోర్లు, లేకపోతే సీజ్!
- నర్సంపేట పోడు భూముల్లో సాగునీటి బోర్ల దందా!
- అధికారులకు పైసలు ముడితేనే వాహనాలకు గ్రీన్ సిగ్నల్?
- అడిగితే బెదిరింపులు..

నర్సంపేట రూరల్, సెప్టెంబర్ 30, ప్రజా తీర్పు ప్రతినిధి:

నర్సంపేట అటవీ క్షేత్రాధికారి (రేంజర్) కార్యాలయం అక్రమాలకు, అవినీతికి నిలయంగా మారిందని స్థానిక ప్రజలు, పోడు భూముల రైతులు తీవ్ర స్థాయిలో ఆరోపిస్తున్నారు. "మామూళ్లు ఇస్తేనే పనులు.. లేదంటే వేధింపులు" అనే చందంగా ఫారెస్ట్ అధికారుల తీరు తయారైందని బాధితులు అగ్గిమీద గుగ్గులమవుతున్నారు.

?వెనుక ఉండి బోర్లు వేయిస్తున్న అధికారులు? ?నర్సంపేట పరిధిలోని పోడు భూములలో అక్రమంగా బోర్లు వేయించడంలో కొందరు ఫారెస్ట్ అధికారులు సూత్రధారులుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. డబ్బులు ఇచ్చిన వారికి వెనకుండి సహకరిస్తూ, బోర్లు వేయించుకోవడానికి అధికారులు అనుమతిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



పైసలు ఇవ్వకపోతే "బోర్ బండి సీజ్"!

పోడు భూముల్లో సాగునీటి కోసం రైతులు లేదా యజమానులు బోర్లు వేయడానికి ప్రయత్నిస్తే, అధికారులకు భారీగా లంచాలు ఇవ్వాల్సిందేనని బాధితులు వాపోతున్నారు. లంచం డబ్బులు ముట్టజెప్పకపోతే వెంటనే ఫీల్డ్‌లోకి వచ్చి బోర్ల బండ్లను (డ్రిల్లింగ్ వాహనాలను) సీజ్ చేస్తామని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల వేధింపులతో పోడు భూముల రైతులు నానా రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

=× చట్టానికి తిలోదకాలు.. 150 రోజులు దాటినా రాని సమాచారం!

ఫారెస్ట్ అధికారుల అవినీతి, అక్రమాలపై సమాచార హక్కు చట్టం (=× – 2005) కింద దరఖాస్తు చేసుకుంటే అధికారులు బుకాయింపు ధోరణి ప్రదర్శిస్తున్నారు. ఆర్టీఐ నిబంధనల ప్రకారం 30 రోజుల్లో ఇవ్వాల్సిన సమాచారాన్ని, సుమారు 150 రోజులు గడిచినా బాధితునికి ఇవ్వకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి, అక్రమాలకు అద్దం పడుతోంది. ప్రశ్నించే వారిని ముప్పుతిప్పలు పెడుతూ సమాచారాన్ని తొక్కిపెడుతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.

ఉన్నతాధికారులు స్పందించాలి!

నర్సంపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్‌లో జరుగుతున్న ఈ లంచాల దందాపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని, బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని పోడు భూముల సాగుదారులు, స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల సేవలు అభినందనీయం

డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట రూరల్, సెప్టెంబర్ 30, ప్రజా తీర్పు ప్రతినిధి:

చిన్నారుల ఆరోగ్యం, ప్రాథమిక విద్య, గర్భిణులు మరియు బాలింతల సంక్షేమంలో అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తల సేవలు ఎంతో అభినందనీయమని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. ?ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప అభియాన్'లో భాగంగా నర్సంపేటలోని అంగన్‌వాడీ కేంద్రంలో 'అంగన్ మిలన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్ మిలన్ నర్సంపేట కన్వీనర్ సూత్రపు సరిత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డాక్టర్ రాణా ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ?ఈ సందర్భంగా నర్సంపేట ఎంపీడీఓ కార్యాలయంలో సమాజానికి విశేష సేవలందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ?అనంతరం డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో ప్రజల ఆరోగ్యం, పోషకాహారం, చిన్నారుల సంరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న సిబ్బందిని ప్రధాని నరేంద్ర మోదీ తరపున గౌరవించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, పోషకాహార పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. చిన్నతనం నుంచే పిల్లలకు సరైన పోషకాహారం అందిస్తేనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి, మౌలిక వసతుల కల్పనకు, ఆర్థిక నిధుల కేటాయింపునకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ?ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ఇంచార్జీ సిరికొండ కవిత, జిల్లా అధ్యక్షురాలు టేకుమట్ల రేణుక, జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పిరాల శైలశ్రీ, ఉపాధ్యక్షురాలు శోభ, మార్తా ఉషారాణి, బీజేపీ ఫ్లోర్ లీడర్ జూలూరి రోజా రాణి, కళ్యాణి, సౌందర్య, ఇతర బీజేపీ నాయకులు, మహిళా మోర్చా ప్రతినిధులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం పర్యటన విజయవంతంపై కలెక్టర్ హర్షం

నూతన సమీకృత కలెక్టరేట్ ప్రారంభంతో జిల్లా పరిపాలనకు కొత్త ఊపు

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు కరీంనగర్) సెప్టెంబర్ 30

జిల్లాలో నూతన సమీకృత కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి చేపట్టిన కరీంనగర్ పర్యటన విజయవంతం కావడంపై జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రజాప్రతినిధులు, పోలీస్ కమిషనర్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, మీడియా ప్రతినిధులు, ఇతర సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

రూ.51 కోట్లతో నూతన సమీకృత కలెక్టరేట్

కరీంనగర్‌లో నిర్మించిన నూతన సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం సుమారు రూ.51 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించబడింది. అన్ని ముఖ్యమైన జిల్లా స్థాయి ప్రభుత్వ కార్యాలయాలను ఒకే ప్రాంగణంలోకి తీసుకురావడం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వచ్చేలా ఈ సముదాయాన్ని రూపొందించారు. నూతన భవనంలో ఆధునిక కార్యాలయ వసతులతో పాటు సమావేశ మందిరాలు, వీడియో కాన్ఫరెన్స్ సదుపాయాలు, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు, పార్కింగ్, అంతర్గత రహదారులు, పచ్చదనం వంటి వసతులు కల్పించారు.



సమష్టి కృషితో విజయవంతమైన కార్యక్రమం

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, ప్రోటోకాల్, పారిశుధ్యం, అలంకరణ, వేదిక ఏర్పాట్లు తదితర అంశాల్లో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేశారని కలెక్టర్ తెలిపారు. ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహించడం వల్ల కార్యక్రమం సజావుగా సాగిందని పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవంతో జిల్లా పరిపాలనకు మరింత మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి వచ్చాయని, ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. సీఎం పర్యటన సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా ఆవిష్కరించారు.

అభివృద్ధిలో కరీంనగర్‌ను ముందుకు తీసుకెళ్లాలి

ఇదే సమష్టి స్ఫూర్తితో అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తూ కరీంనగర్ జిల్లాను అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్లాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆకాంక్షించారు. ప్రజా సమస్యలకు వేగంగా పరిష్కారం చూపడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి చేరవేయడం, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు.

హుస్నాబాద్ బీఆర్ఎస్ లో సమన్వయం కొరబడిందా?

- వేరువేరుగా జన్మదిన వేడుకలు, ప్రెస్ మీట్లు. వెరసి వర్గ పోరుకు నాంది

హుస్నాబాద్ సెప్టెంబర్ 30 రవీందర్ ప్రజా తీర్పు



హుస్నాబాద్ బీఆర్ఎస్ లో సమన్వయం కొరబడిందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. దీనికి తార్కాణం బుధవారం మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు వేరువేరుగా నాయకులు జరుపుకోవడమే. హుస్నాబాద్ బీఆర్ఎస్ వర్గాల్లోనే కాకుండా హుస్నాబాద్ నియోజకవర్గంలోనే ప్రశ్నార్థకంగా మారిన నాయకుల వర్గ పోరు అనేది ప్రస్ఫుటంగా కనిపిస్తున్నది. హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మరియు మల్లె చెట్టు చౌరస్తాలో హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు వేరువేరుగా జరుపుకోవడం తో వారి మధ్య ఉన్న విభేదాలు బయటపడ్డాయి. అంబేద్కర్ చౌరస్తాలో జన్మదిన వేడుకలను జరుపుకున్న బీఆర్ఎస్ నాయకులు మాకు సమాచారం ఇవ్వలేదు అందుకనే మల్లె చెట్టు చౌరస్తాలో జరుపుకున్నామని నాయకులు తెలపడం విభేదాలు ఉన్నాయి అనడానికి స్పష్టమైన తార్కాణం కనబడుతుంది. ఎలాంటి మీటింగ్ కైనా కూడా బాధ్యతలో ఉన్న వ్యక్తి మాకు సమాచారం ఇవ్వడం లేదని మరొక వర్గం వారు ఆరోపిస్తున్న వాదన. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి ఘనత సాధించిన సతీష్ కుమార్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ రెండు వర్గాలుగా చీలిపోయి మిగతా పార్టీల ఎదుట పలచబడి పోతున్నారని సొంత పార్టీ నాయకులే అనుకోవడం గమనార్హం. ఇదంతా మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు తెలవకుండా జరుగుతోందా? తెలిసే జరుగుతోందా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఒకవేళ తెలిస్తే ఇరువర్గాల నాయకులను ఎందుకు సమన్వయ పరచలేక పోతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక పార్టీ బలంగా ఉండాలంటే దానికి కార్యకర్తలు, నాయకులే నిదర్శనం. అలాంటిది హుస్నాబాద్ లో ఇలాంటి వర్గ పోరు నడుస్తుంటే చూసి చూడనట్లుగా వ్యవహరించడం మంచిది కాదనే అభిప్రాయాలు నాయకుల నుంచే వినిపిస్తున్నాయి. ఎలక్షన్ కు ఇంకా సుమారు రెండు సంవత్సరాల సమయం ఉంది. ఇప్పటి నుండే కార్యకర్తలను, నాయకులను సమన్వయ పరిచి ఏకతాటి పైకి తీసుకువచ్చి పార్టీ బలోపేతానికి కృషి చేయకపోతే సముద్రంలో మునిగిన నావలాగా 25 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రతిష్ట హుస్నాబాద్ లో ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందని చర్చించుకుంటున్నారు. ప్రెస్ మీట్ లు వేరువేరుగా జరుపుకోవడం, జరిగినప్పటికీ అందరికీ సమాచారం చేరవేయకపోవడం వంటి వాటిని బేరీజు వేసుకొని సమన్వయపరచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడే మనుగడ సాగిస్తుందనేది విశ్లేషకుల అభిప్రాయం.



ప్రతి ఒక్క మహిళ ఆదాయంపై దృష్టి సారించాలి

- 100 శాతం రికవరీలు ఉన్నప్పుడే సంఘం బలోపేతం.
- డి ఆర్ డి ఓ అధికారిని గీత

హుస్నాబాద్ సెప్టెంబర్ 30 రవీందర్ ప్రజా తీర్పు

ప్రతి ఒక్క మహిళ ఆదాయ వనరులపై దృష్టి సారించాలని, సంఘం బలోపేతం కావాలంటే వంద శాతం రికవరీ ఉండాలని డి ఆర్ డి ఓ అధికారిని గీత అన్నారు. చిగురుమామిడి మండలంలోని ఉదయలక్ష్మి మండల సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన ఎం సి ఎల్ ఎఫ్ , లోకోస్ అప్, ఎస్ హెచ్ జి, వివో, ఎం ఎస్ గ్రేడింగ్ పైన వివో అధ్యక్షుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, సంఘంలో లేని ప్రతి ఒక్క మహిళను సంఘంలో చేర్పించాలని, సంఘంలో ఉన్న ప్రతి ఒక్క సభ్యురాలు ఈ కేవైసీ చేసుకోవాలని చెప్పారు. వివో సొంత భవనాలు నిర్మించుకోవాలని, అప్పుల రికవరీ 100 శాతం ఉండాలని తెలియజేశారు.ప్రతి ఒక్క మహిళ ఇంకుడుగుంత మరియు ఫాంఫండ్ నిర్మించుకోవాలని సూచించారు. అలాగే సొంత పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు నిర్వహించుకుని ప్రతి ఒక్క మహిళ ఇంటి లోపల 2 నుంచి 3 రకాల ఆదాయాలు వచ్చే విధంగా ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీపీఎం కరుణాకర్, ఏపీఎం రజిత,ఎం ఎస్ అధ్యక్షురాలు శోభారాణి, సీసీ లు సత్యనారాయణ , రవిందర్ , రమేష్ , రంజిత్ మరియు అన్ని గ్రామైఖ్య సంఘాల వివో అధ్యక్షులు, మండల సమాఖ్య సిబ్బంది శైలజ , శివకృష్ణ , లక్ష్మణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



నాలుగొందలు సరిపోలె.. గిల్ డబుల్ సెంచరీతో టీమిండియా అలవోక విజయం..!

గువాహటిలో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్(223 నాటౌట్) రికార్డు డబుల్ సెంచరీతో రెచ్చిపోయాడు. వెస్టిండీస్ నిర్దేశించిన 406 పరుగుల భారీ ఛేదనలో ఓపెనర్ రోహిత్ శర్మ(101) శతకంతో కదంతొక్కగా.. సారథి గిల్ ద్విశతకంతో విరచుకుపడ్డాడు. విండీస్ బౌలర్లకు వణుకుపుట్టిస్తూ బౌండరీలతో చెలరేగిన అతడితో రుతురాజ్ గైక్వాడ్(31 నాటౌట్) ఆఖరి దాకా నిలబడ్డాడు. కొండంత లక్ష్యాన్ని కరిగించి.. 8 వికెట్ల తేడాతో గెలుపొందిన టీమిండియా మరో మ్యాచ్ ఉండగానే సిరీస్‌ను కైవసం చేసుకుంది. వెస్టిండీస్‌తో మూడు వన్డేలసిరీస్‌లో అదిరే బోణీ కొట్టిన టీమిండియా రెండో మ్యాచ్‌లో రికార్డు లక్ష్యాన్ని ఉఫ్‌మనిపించింది. టాపార్డర్‌లో ముగ్గురు సెంచరీలో భారత్‌కు 406 పరుగులతో సవాల్ విసిరిన విండీస్ బౌలర్ల వైఫల్యంతో కంగుతిన్నది. రికార్డు ఛేదనలో ఓపెనర్ రోహిత్ శర్మ(101) బ్యాట్ ఝులిపిస్తూ శతకంతో మెరవగా.. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(223 నాటౌట్) శివతాండవం చేశాడనుకో. దొరికిన బంతిని దొరికినట్టు బౌండరీకి పంపిన గిల్, హిట్‌మ్యాన్ తొలి వికెట్‌కు ఏకంగా 255 పరుగులతో గెలుపు పునాది వేశారు. ఈ ఫార్మాట్లో 35వ శతకం తర్వాత రోహిత్ ఔటయ్యాక విరాట్ కోహ్లీ(29 నాటౌట్)తో ఇన్నింగ్స్ నిర్మించిన సారథి.. వన్డేల్లో రెండో డబుల్ సెంచరీ సాధించాడు. 117 బంతుల్లోనే రెండో ద్విశతకం సాధించిన అతడు.. ఇషాన్ కిషన్ పేరిట ఉన్న రికార్డును బద్దలు కొట్టాడు. కోహ్లీ వెనుదిరిగినా ఆఖరి వరకూ క్రీజులో నిలిచిన గిల్ భారత్‌కు 8 వికెట్ల విజయాన్ని కట్టబెట్టాడు. వన్డే చరిత్రలో ఐదు సెంచరీలు నమోదైన మ్యాచ్‌లో భారీ విజయంతో మరో గేమ్ ఉండగానే టీమిండియా సిరీస్‌ను ఒడిసిపట్టింది.



హాకీ అమ్మాయిలు 44 ఏండ్ల తర్వాత..


ఆసియా క్రీడల్లో 44 ఏండ్ల తర్వాత స్వర్ణాన్ని దక్కించుకునేందుకు భారత మహిళల హాకీ జట్టు ఒక్క అడుగుదూరంలో నిలిచింది. బుధవారం జరిగిన రెండో సెమీస్‌లో భారత్ 2-0తో దక్షిణ కొరియాను చిత్తుచేసి తుదిపోరుకు దూసుకెళ్లింది. ఇషికా చౌదరి (44వ నిమిషంలో), సారథి సలీమ టెటె (48వ) తలా ఓ గోల్ కొట్టారు. 1982లో స్వర్ణం నెగ్గాక ఈ టోర్నీలో విమెన్స్ టీమ్ మళ్లీ గోల్డ్ కొట్టలేదు. శుక్రవారం జరిగే ఫైనల్‌లో భారత్.. డిఫెండింగ్ చాంపియన్ చైనాతో తలపడనుంది. . స్క్వాష్‌లో భారత పురుషుల, మహిళల జట్లు సెమీస్‌కు చేరుకుని పతకాన్ని ఖాయం చేసుకున్నాయి. టెన్నిస్‌లో సుమిత్ నగాల్ మినహా మెన్స్ డబుల్స్‌లో భారత ప్లేయర్లకు నిరాశజనక ఫలితాలు వచ్చాయి.



చికిత అద్భుతః

- రెండు స్వర్ణాలతో తెలంగాణ ఆర్చర్ డబుల్ ధమాకా
- టీమ్ ఈవెంట్లలో భారత కాంపౌండ్ ఆర్చర్ల 'గోల్డెన్' హ్యాట్రిక్
- మెన్, విమెన్, మిక్స్‌డ్ టీమ్స్‌కు గోల్డ్ మెడల్స్

ఆసియా క్రీడల్లో భారత కాంపౌండ్ ఆర్చర్లు కేక పుట్టించారు. పురుషుల, మహిళల, మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్లలో స్వర్ణభేరి మోగించారు. బుధవారం జరిగిన మహిళల కాంపౌండ్ టీమ్ ఫైనల్లో చికిత, జ్యోతి సురేఖ, ప్రీతిక ప్రదీప్‌తో కూడిన భారత్ 238-234తో చైనా (వునియేర్, యువాన్ వాంగ్, ఫాంగ్‌యావో వెయ్) జట్టును చిత్తు చేసి బంగారు పతకాన్ని సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత ఆర్చర్లు 238 పాయింట్లు సాధించి ప్రపంచ రికార్డును సమం చేశారు. అనంతరం ఉత్కంఠగా జరిగిన మిక్స్‌డ్ టీమ్ ఫైనల్లో చికిత, సాహిల్ జాదవ్ జోడీ 158-157తో దక్షిణ కొరియాకు చెందిన జంగ్ యూన్ పార్క్- చోయ్ ఎన్ గ్యు జోడీపై థ్రిల్లింగ్ విక్టరీ సాధించింది. నిర్ణీత రౌండ్లు ముగిసేసరికి ఇరు జట్లు 157-157తో సమంగా నిలవడంతో షూటాఫ్ నిర్వహించారు. షూటాఫ్‌లో ఒత్తిడిని అధిగమించి చికిత, సాహిల్ ఇద్దరూ పర్ఫెక్ట్ 10 పాయింట్లు సాధించగా, కొరియా ఆర్చర్ చోయ్ 9 పాయింట్లకే పరిమితం కావడంతో భారత్ ఖాతాలో మరో స్వర్ణం చేరింది. దాంతో పాటు లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో కొత్తగా ప్రవేశపెడుతున్న మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌కు అర్హత సాధించిన తొలి జోడీగా చికిత, సాహిల్ రికార్డు సృష్టించారు. ఆపై పురుషుల కాంపౌండ్ టీమ్ ఫైనల్లో ఏపీ కుర్రాడు గణేష్ మణిరత్నం, కుశాల్ దలాల్, సాహిల్ జాదవ్‌తో కూడిన భారత త్రయం 238-237తో చైనాజట్టును ఓడించడంతో కాంపౌండ్ టీమ్ ఈవెంట్లను భారత్ గోల్డెన్ స్వీప్ చేసింది.



ఆ హీరో అంటే నాకు పిచ్చి.. అతన్ని ఎవరైనా ఒక్కమాట అంటే ఒరుకోను : కాజల్ అగర్వాల్

టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి కాజల్ అగర్వాల్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. తెలుగు, తమిళ చిత్రాల్లో ఎన్నో విజయవంతమైన సినిమాల్లో నటించిన ఆమె.. తన అందం, అభినయంతో భారీగా అభిమానులను సంపాదించుకున్నారు. ప్రస్తుతం సినిమాలతో పాటు వ్యక్తిగత జీవితానికీ సమయం కేటాయిస్తున్న కాజల్.. టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి కాజల్ అగర్వాల్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. తెలుగు, తమిళ చిత్రాల్లో ఎన్నో విజయవంతమైన సినిమాల్లో నటించిన ఆమె.. తన అందం, అభినయంతో భారీగా అభిమానులను సంపాదించుకున్నారు. ప్రస్తుతం సినిమాలతో పాటు వ్యక్తిగత జీవితానికీ సమయం కేటాయిస్తున్న కాజల్.. గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలను పంచుకుంది. ఈ సందర్భంగా సౌత్ సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్లను గ్లామర్ పరంగా చూపించే విధానంపై కాజల్ స్పందించారు. ముఖ్యంగా కథతో సంబంధం లేకుండా హీరోయిన్ల నడుమును చూపించేందుకు ఎక్కువగా ఆసక్తి చూపిస్తారనే అభిప్రాయంపై ఆమెను ప్రశ్నించగా.. గతంలో ఇలాంటి అపోహలు ఉండి ఉండొచ్చు కానీ ఇప్పుడు పరిస్థితులు క్రమంగా మారుతున్నాయని కాజల్ పేర్కొంది. ప్రేక్షకుల అభిరుచులతో పాటు ఇండస్ట్రీలో కూడా చాలా మార్పులు వచ్చాయని కాజల్ అంది.

ఇక 'బ్లడీ రోమియో' వంతు



ఇటీవల విడుదలైన 'ది ప్యారడైజ్' చిత్రంతో బ్లాక్‌బస్టర్ హిట్‌ను దక్కించుకున్నారు హీరో నాని. ఈ విజయోత్సాహంలో ఆయన తదుపరి చిత్రానికి సిద్ధమవుతున్నారు. సుజిత్ దర్శకత్వంలో స్టైలిష్ యాక్షన్ డ్రామా 'బ్లడీ రోమియో'లో నాని నటించబోతున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి సంబంధించిన తాజా అప్‌డేట్స్ బయటికొచ్చాయి. అక్టోబర్‌లో ఢిల్లీలో ఈ సినిమా షూటింగ్ ప్రారంభంకానుందని, మేజర్ పోర్షన్‌ను లండన్‌లో చిత్రీకరించబోతున్నారని సమాచారం. ఈ సినిమా కథానాయిక రేసులో చాలా మంది పేర్లు వినిపించాయి.

'డోంట్ ?ట్రబుల్ ద ట్రబుల్' సినిమాలో నటించిన ఈ పాపే ఎవరో తెలుసా? బ్యాక్ గ్రౌండ్ మామూలుగా లేదుగా



మలయాళం నటుడు ఫహద్ ఫాజిల్ హీరోగా నటిస్తోన్న లేటెస్ట్ సినిమా డోంట్ ట్రబుల్ ది ట్రబుల్. ఆర్కా మీడియా వర్క్స్, షోవింగ్ బిజినెస్ బ్యానర్స్ పై శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని, ఎస్ ఎస్ కార్తికేయ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించారు. అలాగే దర్శక ధీరుడు రాజమౌళి ఈ సినిమాకు సమర్పకుడిగా వ్యవహరిస్తుండడంతో ఈ మూవీపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి అడ్వెంచర్ ఫాంటసీ ఎంటర్ టైనర్ గా తెరకెక్కిన ఈ సినిమాకు శశాంక్ యేలేటి దర్శకత్వం వహించారు. అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా ఈ శుక్రవారం (అక్టోబర్ 02)న ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ సినిమాలో సారా పాలేకర్ అనే చైల్డ్ ఆర్టిస్ట్ ఓ కీలక పాత్ర చేసింది. అడ్వెంచర్ ఫాంటసీ ఎంటర్ టైనర్ గా తెరకెక్కిన ఈ సినిమాకు శశాంక్ యేలేటి దర్శకత్వం వహించారు. అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా ఈ శుక్రవారం (అక్టోబర్ 02)న ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ సినిమాలో సారా పాలేకర్ అనే చైల్డ్ ఆర్టిస్ట్ ఓ కీలక పాత్ర చేసింది. ఇప్పటివరకు ఈ సినిమా నుంచి రిలీజైన గ్లింప్స్, ట్రైలర్ కంటెంట్ లో ఫహద్ ఫాజిల్ తో పాటు ఈ పాపనే ఎక్కువగా కనిపించింది. ఈ మూవీ మొత్తం దాదాపు వీరిద్దరి చుట్టూనే తిరుగుతుందని తెలుస్తోంది. ఇక మంగళవారం (సెప్టెంబర్ 29) జరిగిన ఈ సినిమా ప్రి రిలీజ్ ఈవెంట్లోనూ సారా నే స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020